




# పెన్ పవర్

## తెలంగాణ రౌండప్

గురువారం 16 అక్టోబర్ 2025 పేజీలు 8


### మంత్రి కొండా సురేఖ నివాసం వద్ద

# హైడ్రామా


- మాజీ ఓఎస్డీ సుమంత్ కోసం వచ్చిన పోలీసులు
- అడ్డుకున్న సురేఖ కుమార్తె సుస్మిత
- ఒకే కారులో వెళ్లిపోయిన మంత్రి సురేఖ, సుమంత్

**హైదరాబాద్ పెన్ పవర్:** రాష్ట్ర దేవాదాయ, అటవీశాఖల మంత్రి కొండా సురేఖ నివాసం వద్ద బుధవారం అర్ధరాత్రి నాటకీయ పరిణామాలు చోటుచేసుకున్నాయి. హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్ గాయత్రిహిల్స్‌లోని సురేఖ నివాసంలో ఆమె మాజీ ఓఎస్డీ సుమంత్ ఉన్నారన్న సమాచారంతో మఫ్టీలో ఉన్న పోలీసులు అక్కడికి చేరుకున్నారు. సుమంత్‌పై వచ్చిన ఫిర్యాదుల నేపథ్యంలో అతడిని అదుపులోకి తీసుకునేందుకు వచ్చారు. గుర్తుతెలియని వ్యక్తులు కావడంతో సురేఖ కుమార్తె సుస్మిత కిందకు వచ్చి.. మీరెరవంటూ ప్రశ్నించారు. తాము పోలీసులమని, సుమంత్‌ను అదుపులోకి తీసుకునేందుకు వచ్చామని చెప్పగా... ఆమె తాను ఇంట్లోకి అనుమతించబోమంటూ ఖరాకండీగా చెప్పారు. ఈలోగా.. ఇంట్లో ఉన్న మంత్రి సురేఖ, సుమంత్ బయటకు వచ్చి ఒకే కారులో బయటకు వెళ్లిపోయారు.

**కాంగ్రెస్ పెద్దలే ఇవన్నీ చేయిస్తున్నారు: సుస్మిత**

తమపై బురదజల్లేందుకు కాంగ్రెస్ పార్టీ పెద్దలే ఇవన్నీ చేయిస్తున్నారని సుస్మిత

-2లో



# ప్రాణాలు తీస్తున్న ఫ్యామిలీ గొడవలు..

### రాష్ట్రంలో సగటున రోజూ 30 మంది ఆత్మహత్య

**హైదరాబాద్ పెన్ పవర్:** తల్లి తిట్టిందని.. తండ్రి కొట్టాడని.. భర్త మందలించాడని.. భార్య కాపురానికి రాలేదని.. ఇలా కుటుంబాల్లో చిన్నచిన్న మనస్పర్థల కారణంగా ప్రాణాలు తీసుకుంటున్న వారి సంఖ్య ఏటా పెరుగుతున్నది. ఫ్యామిలీ ఇష్యూస్‌తోనే రాష్ట్రంలో అత్యధిక ఆత్మహత్యలు జరుగుతున్నాయని 'నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో' తాజా గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. ఆ తర్వాతి స్థానంలో ఆరోగ్య సమస్యలు, వ్యసనాలు ఉన్నాయి. 2022- 23 మధ్య రాష్ట్రంలో 10,580 మంది సూసైడ్ చేసుకోగా, వీరిలో అత్యధికంగా 4,680 మంది (44 శాతం) కుటుంబ కలహాల వల్లే చనిపోయారు. ఈ విషయంలో దేశంలోనే తెలంగాణ నాలుగో స్థానంలో ఉంది. ఫ్యామిలీ ఇష్యూస్ తర్వాతి స్థానంలో ఆరోగ్య సమస్యలు, లిక్కర్?, డ్రగ్స్‌వ్యసనం, వివాహ సంబంధ సమస్యలు, ప్రేమ వ్యవహారాలు ఉండగా, ఆ తర్వాత స్థానంలో అప్పులు, ఆర్థిక నష్టాలు ఉన్నాయి.

-2లో




### మాగంటి సునీత కుటుంబం వద్ద

# నాలుగు కిలోల బంగారం !

**హైదరాబాద్ పెన్ పవర్:** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో బీఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న మాగంటి సునీత బుధవారం నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా.. తన కుటుంబ స్థిర, చరాస్తుల వివరాలపై ఎన్నికల సంఘానికి అఫిడవిట్ సమర్పించారు. మాగంటి సునీత కుటుంబం దగ్గర 4 కిలోల బంగారం ఉందని అఫిడవిట్?లో తెలిపారు. ఆమె చేతిలో నగదు 38 వేల 800 రూపాయల నగదు ఉండగా.. మూడు బ్యాంకు ఖాతాల్లో కలిసి సుమారు 32 లక్షలు, బాండ్లు, షేర్లు, మ్యూచువల్ ఫండ్స్, బంగారు వెండి ఆభరణాలు మొత్తం కలిపి 6 కోట్ల18 లక్షల 54 వేల 274 రూపాయలు ఉన్నట్టు పేర్కొన్నారు. ముగ్గురు పిల్లల పేరిట షేర్లు, ఆభరణాల విలువ సుమారు 4 కోట్ల 62 లక్షలుగా ఆమె అఫిడవిట్?లో తెలిపారు. స్థిరాస్తుల విషయానికొస్తే.. జూబ్లీహిల్స్ రోడ్ నెంబర్ 34 లో ఓ ప్లాటు, గోపన్నపల్లిలో ఓ ప్లాటు ఉన్నట్లు వెల్లడించారు. వీటి మొత్తం విలువ 6 కోట్ల11 లక్షల రూపాయలు, పిల్లల పేరిట 8 కోట్ల విలువైన స్థిరాస్తులు ఉన్నాయని పేర్కొన్నారు. కాగా సునీత పేరిట 4.44 కోట్ల అప్పు ఉండగా, పిల్లల పేరుపై ఆరు కోట్ల

-2లో

# రాహుల్ గాంధీ జూబ్లీహిల్స్ గురించి ఎందుకు మాట్లాడటం లేదు

- బీహార్‌లో ఓట్ల చోరీ జరిగిందని రాహుల్ గాంధీ గగ్గోలు పెడుతున్నారని విమర్శ
- మాగంటి సునీతను అవమానించేలా మంత్రులు మాట్లాడారని ఆగ్రహం
- తెలంగాణకు బీజేపీ, కాంగ్రెస్ ఏం చేశాయో చెప్పాలని నిలదీత

**హైదరాబాద్ పెన్ పవర్:**బీహార్ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఓట్లు చోరీ జరిగిందని ఆరోపిస్తున్న రాహుల్ గాంధీ, తెలంగాణలోని జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో జరుగుతున్న ఓట్లు చోరీపై ఎందుకు మాట్లాడట లేదని బీఆర్ఎస్ సీనియర్ ఎమ్మెల్యే హరీశ్ రావు

-2లో





# బీసీల రాష్ట్ర బంద్‌కు సంపూర్ణ మద్దతు

### భాజపా రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు

**హైదరాబాద్ పెన్ పవర్:** స్థానిక సంస్థల్లో బీసీలకు 42% రిజర్వేషన్లపై ఈ నెల 18న బీసీ ఐకాస నిర్వహించనున్న రాష్ట్ర బంద్‌కు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు భాజపా రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రామచందర్‌రావు వెల్లడించారు. బంద్‌లో పార్టీలో శ్రేణులు పాల్గొనాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర బంద్‌కు మద్దతివ్వాలని కోరుతూ ఎన్.రామచందర్‌రావుకు బీసీ జేఏసీ ఛైర్మన్ ఆర్.కృష్ణయ్య నేతృత్వంలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ, తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు నీలం వెంకటేశ్, బీసీ యువజన సంఘం

-2లో

# మంత్రి కొండా సురేఖ నివాసం వద్ద హైడ్రామా

- మొదటి పేజీ తరువాయి
విలేకరుల వద్ద ఆరోపించారు. తన తల్లితండ్రులనే లక్ష్యంగా చేసుకుని.. కుట్రలు పన్నుతున్నారని అన్నారు. బీసీలకు ప్రాధాన్యమివ్వాలని రాహుల్‌గాంధీ అంటుంటే.. పెద్దలు తమను తొక్కేస్తున్నారని అన్నారు. వాస్తవానికి సుమంత్‌ను అడ్డం పెట్టుకుని మా అమ్మను అరెస్ట్ చేసేందుకు మహిళా పోలీసులు వచ్చారని ఆమె ఆరోపించారు. వరుసగా తప్పులు చేస్తున్న భారాస నాయకులను వదిలి.. తమపై పడుతున్నారని విమర్శించారు. “మా ఓఎస్డీ సుమంత్‌ను నిన్న తీసేశారని తెలిసింది. మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి నియోజకవర్గం హుజూర్‌నగర్‌లోని డెక్కన్ సిమెంట్స్‌లో పనిచేస్తున్న ఒక వ్యక్తిపై తుపాకి గురిపెట్టి డబ్బులు ఇవ్వాలంటూ సుమంత్ బెదిరించారన్నది ఆరోపణ. ఇదే విషయాన్ని సీఎం సలహాదారు వేం నరేందర్‌రెడ్డిని మేం అడిగితే.. మంత్రి ఉత్తమ్ ఐజీకి ఫిర్యాదు చేసినట్లు చెప్పారు. ఇదే విషయాన్ని ఉత్తమ్‌ను అడిగితే...తాను ఎవరిపైనా ఫిర్యాదు చేయలేదని అన్నారు. మరి ఎవరు ఫిర్యాదు చేస్తే... ఇంత రాత్రివేళ పోలీసులు మా ఇంటికి వచ్చారు? డెక్కన్ సిమెంట్స్ వారితో మీటింగ్‌లో సుమంత్‌తోపాటు రోహిన్‌రెడ్డి కూడా ఉన్నారు. అది సాధారణ సమావేశమే కానీ.. బెదిరింపు ఎలా అవుతుంది? అలా అయితే అందులో రోహిన్‌రెడ్డి కూడా బాధ్యులే కదా? ఈ మొత్తం వ్యవహారం వెనుక వేం నరేందర్ రెడ్డి, కడియం శ్రీహరి ఉన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొరవ కూడా ఉంది. సుమంత్‌ను అదుపులోకి తీసుకుని కొండా మురళి చెబితేనే నేను బెదిరించానని ఆయనతో పోలీసులు తెల్లకాగితంపై రాయించి, ఆ తర్వాత మా నాన్నను అరెస్ట్ చేస్తారు. ఇప్పటికే మా నాన్నకు గన్‌మెన్‌ను తొలగించారు. మాజీ మావోయిస్టు అయిన కొండా మురళికి రక్షణ కొనసాగించకుండా గన్‌మెన్లను ఎందుకు తొలగించారు?” అంటూ ప్రశ్నించారు.

## మాగంటి సునీత కుటుంబం వద్ద నాలుగు కిలోల బంగారం !

- మొదటి పేజీ తరువాయి
రూపాయల అప్పు ఉన్నట్లు పేర్కొన్నారు. ఎన్నికల నియామావళి ఉల్లంఘించినందుకు గతవారం జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్లో ఓ కేసు నమోదైనట్లు అఫిడవిట్?లో ఆమె ఎన్నికల సంఘానికి తెలిపారు.
జూబ్లీహిల్స్ ఎమ్మెల్యేగా గెలిచిన మాగంటి గోపీనాథ్ మృతితో ఉప ఎన్నిక అనివార్యమైంది. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో బీఆర్ఎస్ పార్టీ తరఫున గోపీనాథ్ సతీమణి సునీత పోటీలో నిలిచిన సంగతి తెలిసిందే. ఆమె ఇప్పటికే ప్రచారంలో తలమునకలయ్యారు. కాంగ్రెస్ పార్టీ తరఫున 2018లో ఎంఐఎం అభ్యర్థిగా బరిలోకి దిగి భారీగా ఓట్లు పొందిన నవీన్ యాదవ్ పోటీలో ఉన్నారు. అదే విధంగా 2023 ఎన్నికల్లో బీజేపీ నుంచి పోటీ చేసిన లంకల దీపక్ రెడ్డికి బీజేపీ టికెట్ ఖరారు చేసింది. ఈ సారి మజ్లిస్ పోటీకి దూరంగా ఉంటోందని సమాచారం.

## రాహుల్ గాంధీ జూబ్లీహిల్స్ గురించి ఎందుకు మాట్లాడటం లేదు

- మొదటి పేజీ తరువాయి
ప్రశ్నించారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గానికి చెందిన బీజేపీ నాయకులు, కార్యకర్తలు హరీశ్ రావు సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా హరీశ్ రావు మాట్లాడుతూ, మాగంటి సునీతను గెలిపించాలని, ఒక ఆడబిడ్డను ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు. భర్తను కోల్పోయిన భార్య, తండ్రిని కోల్పోయిన పిల్లలు ఎంతో దుఃఖంలో ఉన్నారని, ఆడబిడ్డలను అవమానించే విధంగా మంత్రులు మాట్లాడటం దుర్మార్గమని అన్నారు. విజ్ఞత మరిచి విచక్షణ లేకుండా చిల్లర రాజకీయాలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణకు బీజేపీ, కాంగ్రెస్ ఏం చేశాయో చెప్పాలని హరీశ్ రావు నిలదీశారు. రాహుల్ గాంధీ వచ్చి మొహబ్బత్ కీ దుకాణ్ అంటారని, కానీ హైడ్రా ఏమో హైదరాబాద్ నగరంలో పేదల ఇళ్లను కూల్చివేస్తుందని, ఇదేనా ఆయన చెప్పే మొహబ్బత్ కీ దుకాణ్ అని విమర్శించారు. పండుగ రోజు కూడా పేద ప్రజల ఇళ్లను కూల్చివేశారని ఆరోపించారు. సునీతను ఓడించాలని 20 వేల దొంగ ఓట్లు కూడగట్టుకున్నారని సంచలన వ్యాఖ్యలు చేశారు.
జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పాలని, అప్పుడే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బుద్ధి వస్తుందని వ్యాఖ్యానించారు. ఎన్నికలకు ముందు కాంగ్రెస్ నాయకులు ఇచ్చిన హామీలు ఇప్పుడు ఏమయ్యాయని నిలదీశారు. జూబ్లీహిల్స్‌లో బీజేపీకి డిపాజిట్ రావడం కూడా కష్టమేనని హరీశ్ రావు అన్నారు. తెలంగాణలో నీటి దోపిడీ చేసే బనకచర్ల ప్రాజెక్టుకు కేంద్రంలోని బీజేపీ మద్దతు ఇస్తోందని ఆరోపించారు.

# ప్రాణాలు తీస్తున్న ఫ్యామిలీ గొడవలు..

- మొదటి పేజీ తరువాయి
ఇక ఆత్మహత్యలు చేసుకునేవారిలో అత్యధికంగా 27.3 శాతంతో రోజువారీ కూలీలు ఉండగా, ఆ తర్వాతి స్థానంలో 14.5 శాతంతో గృహిణిలు ఉండడం గమనార్హం.

**కుటుంబ కలహాల్లో ఎక్కువగా మహిళలే బలి..**

దేశవ్యాప్తంగా కుటుంబ కలహాల వల్ల అత్యధికంగా 31.9 శాతం మంది ఆత్మహత్య చేసుకున్నట్లు ఎన్‌సీఆర్‌బీ నివేదిక వెల్లడించింది. రాష్ట్రంలో ఇది 44 శాతంగా ఉంది. నేటితరం పిల్లలు భావోద్వేగాలను నియంత్రించుకోవడంలేదని, తల్లిదండ్రులు మందలించినా, కావాలనుకున్నది దక్కకపోయినా, పరీక్షల్లో ఫెయిల్?అయినా సూసైడ్? చేసుకుంటున్నారని సైకియాట్రిస్టులు చెప్తున్నారు. చాలా మంది పిల్లలు బైక్, సెల్?ఫోన్? కొనివ్వలేదనే కారణంతో చనిపోతున్నారని గుర్తుచేస్తున్నారు. అందుకు తగినట్లే దేశవ్యాప్తంగా ఆత్మహత్యలకు పాల్పడుతున్నవారిలో విద్యార్థులు, యూత్?16 శాతానికి పైగా ఉంటున్నారు. పురుషుల సూసైడ్‌లకు చాలావరకు అప్పులు, ఆర్థిక సమస్యలు కారణమవుతుండగా, భార్యాభర్తల మధ్య కలహాలు, కట్నం కోసం వేధింపులు మహిళలను బలిగొంటున్నాయి. ముఖ్యంగా భర్త, అత్తమామలతో గొడవల కారణంగా క్షణికావేశంలో చనిపోతున్న గృహిణుల సంఖ్య ఎక్కువగా ఉంటున్నది. దేశవ్యాప్తంగా మొత్తం ఆత్మహత్యల్లో వీరి వాటా14.5 శాతంగా ఉంది. కుటుంబ కలహాల వల్ల మహిళలు తాము చనిపోవడంతో పాటు పిల్లల ప్రాణాలు కూడా తీస్తున్నట్లు ఎన్‌సీఆర్‌బీ గణాంకాలు స్పష్టంచేస్తున్నాయి.
రోజూవారీ కూలీలే ఎక్కువ.. ఆత్మహత్యలు అనగానే ముందుగా రైతులు గుర్తుకువస్తారు. అప్పులు, ఆర్థిక ఇబ్బందులతో ఎక్కువమంది రైతులు చనిపోతుంటారని భావిస్తుంటాం. కానీ ఎన్‌సీఆర్‌బీ రిపోర్ట్? ఈ అంచనాలను పటాపంచలు చేసింది. దేశవ్యాప్తంగా ఆత్మహత్యలు చేసుకుంటున్నవారిలో అత్యధికంగా రోజూవారీ కూలీలు ఉంటున్నారు. మొత్తం సూసైడ్స్‌లో వీరి వాటా 27.5శాతంగా ఉంది. ఆతర్వాతి స్థానంలో గృహిణిలు(14.5), వ్యాపారులు (11.8), ఉద్యోగులు (9.6), నిరుద్యోగులు (8.3), విద్యార్థులు (8.1) ఉండగా, చివర్లో కౌలు రైతులు(6.3) ఉన్నారు. రోజూవారీ కూలీల ఆదాయం తక్కువగా ఉండడంతో ఆర్థిక సమస్యలు, అప్పులు పెరగడం, కుటుంబాలు గడవకపోవడం, అవిద్య, వ్యసనాలు తదితర కారణాల వల్ల వీరిలో ఆత్మహత్యలు ఎక్కు వ అని ఎక్స్‌పర్ట్? చెప్తున్నారు.
అలాగే ఆత్మహత్యకు కారణాల్లో మొదటి కారణం కుటుంబం కలహాలు కాగా, ఆ తర్వాతి స్థానంలో అనారోగ్య సమస్యలు(19 శాతం) ఉంటున్నాయి. ఎంతకూ నయం కాని మొండిరోగాలు, ప్రభుత్వ ఆసుపత్రుల్లో క్వాలిటీ వైద్యం అందకపోవడం, ప్రైవేట్‌లో చికిత్స చేయించుకునే స్థోమత లేకపోవడంతో రోగులు, వారి కుటుంబ సభ్యులు ఎక్కువగా ఆత్మహత్యలు చేసుకుంటున్నట్లు తెలుస్తున్నది. ఇక డ్రగ్స్, మద్యపానం వ్యసనం కారణంగా 7 శాతం మంది, ప్రేమ వ్యవహారాల్లో 5.3 శాతం, లవ్? ఇష్యూస్ తో 4.7 శాతం మంది చనిపోతుండగా, వీరిలో యూత్? ఎక్కువగా ఉంటున్నారు. ఇక ఆర్థిక సమస్యలతో 3.8 శాతం మంది ప్రాణాలు తీసుకుంటుండగా, వీరిలో ఉద్యోగులు, రైతులు ఎక్కువ అని ఎన్?సీఆర్‌బీ గణాంకాలు స్పష్టంచేస్తున్నాయి.

# బీసీల రాష్ట్ర బంద్‌కు సంపూర్ణ మద్దతు

- మొదటి పేజీ తరువాయి
రాష్ట్ర అధ్యక్షుడు జిల్లపల్లి అంజి తదితరులు వినతిపత్రం సమర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో రామచందర్‌రావు మాట్లాడుతూ... కామారెడ్డి డిక్లరేషన్‌లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీని నెరవేర్చకుండా భాజపాపై నెపం నెట్టేందుకు యత్నిస్తోందని విమర్శించారు. ఆర్.కృష్ణయ్యకు రాజ్యసభ సభ్యత్వం ఇవ్వడం, కేంద్ర మంత్రివర్గంలో 27 మంది బీసీలకు చోటు కల్పించడం... ప్రధాని, ఉప రాష్ట్రపతి పదవులను బీసీలకు ఇవ్వడం ఆ సామాజికవర్గంపై భాజపా చిత్తశుద్ధికి నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. హైకోర్టులో భాజపా ఇంప్లీడ్ కాలేదని చెప్పడం సమంజసం కాదని, తమ పార్టీ ఎంపీ ఆర్.కృష్ణయ్య ఇంప్లీడ్ అయ్యారని గుర్తుచేశారు. ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ.. రిజర్వేషన విషయంలో భాజపాపై దుష్ప్రచారం చేయడం తగదన్నారు. కార్యక్రమంలో బీసీ సంఘాల నేతలు సి.రాజేందర్, ఎ.రాంకోటి ముదిరాజ్, రాజ్‌కుమార్, గుజ్జ సత్యం తదితరులు పాల్గొన్నారు.
బీసీ సంఘాల నేతల బాహాబాహీ: ఫొటోల విషయమై బీసీ సంఘాల నేతలు ఎన్.రామచందర్‌రావు, ఆర్.కృష్ణయ్య సమక్షంలో బాహాబాహీకి దిగడం కలకలం రేపింది. ఒకరిపై ఒకరు చేయి చేసుకోవడంతో కొద్దిసేపు గందరగోళం నెలకొంది. ఇరువర్గాలను ఆర్.కృష్ణయ్య వారించడంతో వివాదం సమసిపోయింది. అబ్దుల్ కలాంకు నివాళులు: మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా భాజపా కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కాసం వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం దిగుబడిలో రికార్డు సాధించిన తెలంగాణ

**హైదరాబాద్ పెన్ పవర్:**ధాన్యం దిగుబడిలో తెలంగాణ ఆల్ టైం రికార్డ్ సాధించినట్లు రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్.కుమార్ రెడ్డి తెలిపారు. బుధవారం డాక్టర్ బి.ఆర్.అంబెడ్కర్ సచివాలయం నుండి వానాకాలం ధాన్యం కొనుగోళ్ల పై వ్యవసాయ శాఖామంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు, వ్యవసాయ శాఖ కార్యదర్శి రఘునందన్ రావు, పౌర సరఫరఫరాల శాఖా కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర తదితరులతో కలిసిజిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ భారతదేశంలోనే ఈ వానాకాలంలో అత్యధికంగా 148.03 లక్షల మెట్రిక్ టన్నుల దిగుబడి వచ్చే అవకాశం ఉందని తెలిపారు. ధాన్యం కొనుగోలులోనూ సరికొత్త రికార్డ్ సాధించిందని,అధిక దిగుబడి, అధిక కొనుగోళ్ల నేపద్యంలో అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలన్నారు. ధాన్యం కొనుగోలులో గత అనుభవాలను దృష్టిలో పెట్టుకోవాలని ఎలాంటి ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.క్షేత్ర స్థాయిలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు కనీస సౌకార్యాలు కలిపించాలన్నారు.




కొనుగోలు చేసిన ధాన్యాన్ని తరలించేందుకు ఏర్పాటు చేసుకున్న రవాణా వసతి పై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. రైతులు ఎక్కడ కుడా నిరీక్షించకుండా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. మౌలిక సదుపాయాల కల్పన అంశంలో అత్యవసరం అనుకుంటే అదనపు ఖర్చులకు వెనకాడ వద్దని పేర్కొన్నారు. ధాన్యం కొనుగోలు వివరాలను ఎప్పటికప్పుడు సత్వరమే నమోదు చేయాలని తెలిపారు. నమోదు అయిన కొనుగోళ్లకు 48 గంటలలో చెల్లింపులు చేస్తామని అన్నారు.వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు మాట్లాడుతూధాన్యం కొనుగోళ్లలో వ మిల్లర్లతో సమన్వయం చేసుకోవాలని సూచించారు.మద్దతు ధరతో పాటు బోనస్ చెల్లింపులకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. త్వరితగతిన ధాన్యం కొనుగోళ్లలో తెలంగాణ అగ్రభాగంలో ఉందని స్పష్టం చేశారు.ఇది రైతుపక్ష పాత ప్రభుత్వమని, రైతులకు ఎక్కడ కుడా అసౌకర్యం కలుగ కుండా ఆయా జిల్లాల కలెక్టర్లు, పౌర సరఫరఆ శాఖాధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు.

ప్రభుత్వం గతంలో ఎన్నడూ లేని విధంగా ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేశామని తెలిపారు.గడిచిన యాసంగి ధాన్యం కొనుగోళ్లలో అధికారుల సమన్వ యంతో సత్ఫలితలు సాధించామని,అధిక దిగుబడి దృష్ట ఈ వానాకాలం కొనుగోళ్లలోనూ అధికారులు మరింత అప్రమత్తంగా ఉండాలని స్పష్టం చేశారు. ఎటువంటి ఇబ్బందులు వచ్చినా సత్వరం తనను, పౌరసరఫరాల కమిషనర్ ను సంప్రదించాలని అన్నారు. తాము 24 గంటలు అందుబాటులో ఉంటామని రాష్ట్ర ప్రభుత్వం ధాన్యం కొనుగోళ్లను ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్లు, పౌర సరఫరాల శాఖాధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటిస్తూ కొనుగోలు ప్రక్రియను పర్యవేక్షించాలని తెలిపారు.

అన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో హెల్ప్ లైన్ నెంబర్లు అందుబాటులో ఉంచాలని తెలిపారు రాష్ట్ర సరిహద్దుల్లో చెక్పోస్టులు ఏర్పాటు చేసి పటిష్ట తనిఖీలు నిర్వహించాలని తెలిపారు కొనుగోలు పర్యవేక్షణకు మండల ప్రత్యేక అధికారులకు బాధ్యతలు అప్పగించాలని సూచించారు లక్షల మంది రైతుల జీవన ప్రమాణాలు ముడిపడి ఉన్న అంశం అని కొనుగోలు ప్రకృతిలో ఎలాంటి లోటుపాట్లు రాకుండా సక్రమంగా కొనుగోలు జరిగేలా పర్యవేక్షణ నేను సూచించారు.


వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ రెవెన్యూ, పోలీస్, వ్యవసాయ, సహకార, డిఆర్డిఓ మార్కెటింగ్, వ్యవసాయ, తూనికలు కొలతలు శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధ్యానం కొనుగోలు ప్రక్రియలో రైతులకు ఎలాంటి ఇబ్బంది రాకుండా కొనుగోలు చాలా కీలకమని తెలిపారు. కొనుగోలు కేంద్రాల ప్రారంభించడానికి ప్రజాప్రతినిధులను ఆహ్వానించాలని తెలిపారు. నవంబర్ మొదటివారం నుంచి మన జిల్లాలో కొనుగోలు ప్రారంభమయ్యే అవకాశం ఉన్న దృష్ట్యా ముందస్తుగా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి సిద్ధంగా ఉండాలన్నారు. అవసరమైన పరికరాలు కొరకు ముందుగానే ఇండెన్ట్ ఇవ్వాలని సూచించారు. రవాణలో సమస్య రాకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని తెలిపారు. అకాల వర్షాలకు నీళ్లు నిలిచే ప్రాంతాలలోధాన్యం కొనుగోలు కేంద్రంలో ఏర్పాటు చేయరాదని,

అకాల వర్షాలకు రైతులు ఇబ్బంది పడే అవకాశం ఉందని ఆయన తెలిపారు. కొనుగోలు కేంద్రాలు ఏర్పాటుకు సంబంధించి అందజేసిన చెక్కు లిస్టు ప్రకారం నివేదికలు అందజేయాలని స్పష్టం చేశారు. క్రాప్ బుకింగ్ చేయాలని క్రాప్ బుకింగ్ చేయని పంటలకు వ్యవసాయ అధికారులు ధ్రువీకరణ ఇవ్వాలని తెలిపారు. గత సంవత్సరం అకాల వర్షాలు వల్ల ఇబ్బందులు పడిన ప్రాంతాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను మార్చాలని ఆయన సూచించారు. రైతులు నాణ్యత ప్రమాణాలు పాటించేలా వ్యవసాయ అధికారులు అవగాహన కల్పించాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో ఎస్పీ కిరణ్ ఖరే, అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ నవీన్ రెడ్డి, పౌరసరఫరాల అధికారి కిరణ్ కుమార్, డిఎం రాములు, డిసిఓ వాల్య నాయక్, వ్యవసాయ అధికారి బాబురావు, డిఆర్డిఓ బాలకృష్ణ, తూనికలు కొలతలు శాఖ అధికారి శ్రీలత, రవాణా శాఖ అధికారి సంధాని తదితరులు పాల్గొన్నారు.

# మంథనిలో ఘనంగా మాజీ రాష్ట్రపతి డాక్టర్ అబ్దుల్ కలాం జయంతి వేడుకలు

## ఘనంగా నివాళులు అర్పించిన బిఆర్ఎస్ నాయకులు

**హైదరాబాద్ పెన్ పవర్:**మంథనిలో మాజీ రాష్ట్రపతి, భారత రత్న డాక్టర్ అబ్దుల్ కలాం జయంతి కార్యక్రమాన్ని బుధవారం బిఆర్ఎస్ నాయకులు ఘనంగా నిర్వహించారు.మంథని మాజీ ఏమ్మెల్యే పుట్ట మధుకర్ ఆదేశాల మేరకు మంథని పట్టణంలోని రాజ గృహాలో మాజీ రాష్ట్రపతి భారత రత్న డాక్టర్ అబ్దుల్ కలాం చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ వచ్చే జయంతి వరకు అబ్దుల్ కలాం విగ్రహన్ని మంథని లో పెట్టిస్తాను అని ఫోన్ ద్వారా కార్యకర్తలకు నాయకులకు తెలపటంతో బిఆర్ఎస్ నాయకులు సంతోషం వ్యకం చేశారు.ఈ కార్యక్రమంలో మంథని బిఆర్ఎస్ నాయకులు ఏగోలపు శంకర్ గౌడ్,వేముల



లక్ష్మణ్, మున్సిపల్ వైస్ చైర్మన్ ఆరెపల్లి కుమార్, సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షులు కనవేని శ్రీనివాస్ యాదవ్, జంజర్ల శేఖర్.మాజీ ఎంపీటీసీ వేల్పుల గట్టయ్య,మంతెన లక్ష్మణ్,పుప్పాల తిరుపతి, ఆకుల రాజబాబు,గుర్రం సదానందం, అమ్మకుట్టి మల్లేష్,ఎస్కేబాబా, జంజర్ల మురళి మోహన్,ఇర్ఫాన్. అసిఫ్ ఖాన్,పోలు కనకరాజు, చిలుక సరయ్య,మబ్బు నాగరాజు, బోనాల నరేందర్,దాసరి దర్మేందర్ తదితరులు పాల్గొన్నారు.

# మావోయిస్టు అగ్రనేత మల్లోజుల వేణుగోపాల్ లొంగుబాటుతో పెద్దపల్లి లో హర్షం

- **మహారాష్ట్ర సీఎం ఫడ్నవీస్ ఎదుట మల్లోజుల తోపాటు 60 మంది లొంగుబాటు**
- **నాలుగు దశాబ్దాల ఉద్యమాన్ని వీడి జనజీవన స్రవంతి లోకి వచ్చిన మల్లోజుల**
- **ఏకే-47 ఆయుధం సీఎం కి ఇచ్చి రాజ్యాంగం బుక్కును అందుకున్న మల్లోజుల**
- **మల్లోజులపై వందకు పైగా కేసులు, 6 కోట్ల రివార్డు**
- **1980 నుంచి పీపుల్స్ వార్ సాయుధ పోరాటంతో అజ్ఞాతంలోకి వెళ్లిన మల్లోజుల**
- **2011లో సోదరుడు మల్లోజుల కోటేశ్వర్ రావు ఎన్ కౌంటర్**

**హైదరాబాద్ పెన్ పవర్:** మావోయిస్టు అగ్రనేత పెద్దపల్లికి చెందిన మల్లోజుల వేణుగోపాల్ రావు అలియాస్ సోను అలియాస్ అభయ్ మహారాష్ట్ర సీఎం ఫడ్నవీస్ ఎదుట లొంగిపోయారు. ఆయనపై వందకు పైగా కేసులు ఆరు కోట్ల రివార్డు ఉంది. 60 మంది అనుచరులతో కలిసి మల్లోజుల వేణుగోపాల్ గడ్చిరోలిలో సీఎం కు ఆయుధాలు అప్పగించి లొంగిపోవడంతో సర్వత్రా హర్షం వ్యక్తం అవుతుంది. ఎన్నో ఏళ్లుగా ఎదురు చూస్తున్న కళ నెరవేరిందని పెద్దపల్లిలో కుటుంబ సభ్యులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. మల్లోజుల వేణుగోపాల్ భార్య గడ్చిరోలి దళ సభ్యురాలు తారక్క 2024 డిసెంబర్ 31న లొంగిపోయారు. భార్య భర్తలు ఇద్దరు అజ్ఞాతం వీడి జనజీవన స్రవంతిలో కలువడడంతో మల్లోజుల కుటుంబ సభ్యులల్లో ఆనందం

నెలకొంది.మావోయిస్టు ఉద్యమంతో వేణుగోపాలరావు సోదరుడు మల్లోజుల కోటేశ్వరరావు 2011లో ఎన్ కౌంటర్ లో ప్రాణాలు కోల్పోయారు. అజ్ఞాతంలో ఉన్న వేణుగోపాల్ బయటకు రావాలని తల్లి పలుమార్లు మీడియా ద్వారా కోరింది. కానీ నమ్మిన సిద్ధాంతాన్ని వేణుగోపాల్ వీడలేదు. ప్రస్తుతం వేణుగోపాల్ వస్తుండడంతో కాలం చేసిన తల్లిదండ్రుల ఆత్మశాంతికు శాంతి చేకూరుతుందని వేణుగోపాల్ అన్న కుమారుడు తెలిపారు. చివరకు పార్టీలో నెలకొన్న విభేదాలతో అజ్ఞాతం వీడి ఆయుధాలు వదిలి జనజీవన స్రవంతిలోకి రావడంతో కుటుంబ సభ్యులు సంతోషంతో స్వాగతం పలుకుతున్నారు..

# అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో ఘనంగా భారతరత్న డాక్టర్ ఏపిజె అబ్దుల్ కలాం జయంతి




**కరీంనగర్: పెన్ పవర్:**భారతరత్న డాక్టర్ ఏపిజె అబ్దుల్ కలాం భారతదేశానికి అందించినటువంటి సేవలు చాలా చారిత్రాత్మకమైనవని, విశిష్టమైనవని వారు చేసిన సేవలు ప్రపంచ వ్యాప్తంగా గుర్తించబడ్డాయని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా.వి.నరేందర్ రెడ్డి స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో వారి జయంతిని పురస్కరించుకొని ఏర్పాటు చేసినటువంటి ప్రత్యేక కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై వారు మాట్లాడారు. మేడం మనకి ముందు వారు వారి చిత్రపటానికి ఘనంగా పుష్పాంజలి ఘటించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి యువత అబ్దుల్ కలాం ని స్ఫూర్తిగా తీసుకోవాలని వారి నిర్దేశించినటువంటి మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించినట్లయితే వారు ఎంచుకున్నటువంటి రంగంలో సందేహం లేకుండా విజేతలు అవుతారని చెప్పారు. 11వ రాష్ట్రపతిగా, ఇస్రో శాస్త్రవేత్తగా పేరుగాంచిన వారు భారత దేశ అత్యున్నత పౌర పురస్కారాన్ని సాధించారని అనేక ప్రతిష్ఠాత్మక అవార్డులను పొందాలని పూర్తిచేస్తూ తన జీవితాన్ని విద్యార్థులకు అంకితమిచ్చానని గుర్తు చేస్తూ వివిధ హోదాలలో విజయాలు సాధించడంతో ప్రధానమంత్రి శాస్త్రీయ సలహాదారులుగా డిఆర్డిఓ ముఖ్య కార్యదర్శిగా నియమింపబడి విజయాలు సాధించారని, ప్రోఖ్రాన్ అణు పరీక్షలలో రాజకీయ సాంకేతిక పాత్ర పోషించి అగ్రదేశాల సరసన మన భారతదేశాన్ని చేర్చాలని చెప్పడంలో ఎటువంటి అతిశక్తి లేదని చెప్పారు. చేశారు ఒక స్టంటును సైతం అభివృద్ధి చేసి ఆరోగ్య రంగానికి తనదైన సేవలను అందించారు.

గౌరవ ప్రధాన మంత్రివర్యులు నరేంద్ర మోడీ 2015లో వారి స్మృతిలో ఒక పోస్టల్ స్టాంపు ప్రవేశపెట్టారని గుర్తు చేశారు. కలాం నీ జీవితానికి సలాం కలాం భావి భారతానికి ప్రతీక నాటికలు ఆలోచింప చేయడమే కాకుండా నూతన ఉత్సాహాన్ని నింపాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా కలాం జయంతి వేడుకలు



**జయశంకర్ భూపాలపల్లి.: పెన్ పవర్:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలోభారత రత్న డాక్టర్ అబ్దుల్ కలాం జయంతి వేడుకలు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డి రమేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి ప్రిన్సిపల్ సిహెచ్ ప్రసాద్ విద్యార్థిని ఉద్దేశిస్తూ అబ్దుల్ కలాం నిరుపేద కుటుంబంలో జన్మించి భారతదేశంలో అత్యున్నతమైన పదవి రాష్ట్రపతిగా విద్యావేత్తగా శాస్త్రవేత్తగా

అనేక రంగాల్లో భారతదేశానికి సంబంధించినటువంటి మహనీయుడు మిస్సైల్ రంగంలో అనురంగంలో అనుబాంబులు పరీక్షించి తయారుచేసి ప్రపంచ దేశాల్లో దీటుగా తయారుచేసిన శాస్త్రవేత్తగా మిస్సైల్ మ్యాన్ ఆఫ్ ఇండియా పేరు తెచ్చుకున్నటువంటి శాస్త్రవేత్త ఈయన సేవలకు భారతరత్న పురస్కారాన్ని ఇచ్చే సత్కరించింది తెలియజేశారు అధ్యాపకులు అబ్దుల్ గని సదాశివ్. సమ్మయ్య సదానందం. సంధ్య శ్రీనివాస్ .మహేష్. కర్ణ ప్రకాష్ .సనత్ కుమార్ మహేందర్. శ్వేత, రమాదేవి. లైబ్రేరియన్ సునీల్ బోధనేతర సిబ్బంది రాజయ్య విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

# ప్రతి ఒక్కరూ సిపిఆర్ పై అవగాహన ఉండాలి

**కరీంనగర్ పెన్ పవర్:** గుండెపోటు సమయంలో అవలంబించవలసిన సిపిఆర్ (కార్డియో పల్మనరీ రెసిసికేషన్) పద్ధతిపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. ఈనెల 13 నుండి 17 వరకు సిపిఆర్ అవగాహన వారోత్సవాల సందర్భంగా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో వైద్య సిబ్బందికి సిపిఆర్ పై శిక్షణ నిర్వహిస్తున్నారు. బుధవారం ఈ కార్యక్రమానికి హాజరైన జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గుండెపోటు సంభవించిన సమయంలో మొదటి కొన్ని గోల్డెన్ సెకండ్లు వృధా చేయొద్దని అన్నారు. ఈ సమయంలో సిపిఆర్ చేసినట్లయితే ప్రాణాన్ని రక్షించే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని తెలిపారు. ఈ మధ్యకాలంలో వయసుతో నిమిత్తం లేకుండా గుండెపోటు సంభవిస్తుందని, అందువల్ల ప్రతి ఇంట్లోనూ కుటుంబ సభ్యులకు కూడా సిపిఆర్ పై అవగాహన ఎంతో అవసరమని అన్నారు. ప్రతి వ్యక్తికి సరైన పద్ధతిలో సిపిఆర్ విధానం తెలియాలని అన్నారు. ఈ సందర్భంగా సిపిఆర్ సమయంలో చేయవలసిన, చేయకూడని పనులను గురించి వైద్యులు డెమో ద్వారా సిబ్బందికి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ ప్రభుత్వ మెడికల్ కళాశాల అడిషనల్ డీఎంఈ తక్యుద్దీన్ ఖాన్, జిల్లా వైద్యాధికారి వెంకటరమణ, సూపరింటెండెంట్ వీరారెడ్డి, ఆర్ఎంవో నవీన, ప్రోగ్రామ్ ఆఫీసర్ సనా, డాక్టర్ నరేష్ పాల్గొన్నారు.

## దేశంలో మావోయిజానికి చోటు లేదు

**హైదరాబాద్ పెన్ పవర్:** దేశంలో మావోయిజానికి చోటు లేదని మహారాష్ట్ర సీఎం ఫడ్నవీస్ స్పష్టం చేశారు. ఇటీవల పోలీసులకు లొంగిపోయిన మావోయిస్టు నేత మల్లోజుల వేణుగోపాల్ బుధవారం ఫడ్నవీస్ సమక్షంలో ఆయుధాలు సమర్పించి అధికారికంగా జనజీవన స్రవంతిలో కలుస్తున్నట్లు ప్రకటించారు. మల్లోజులతో పాటు దాదాపు 60మంది మావోలు సీఎం సమక్షంలో లొంగిపోయారు. ఈ సందర్భంగా మల్లోజుల దంపతులను సీఎం అభినందించారు. నక్సల్స్ ఫ్రీ భారతే తమ లక్ష్యమని ఫడ్నవీస్ స్పష్టం చేశారు.

## రోడ్డు ప్రమాదంలో నలుగురు మృతి

**హైదరాబాద్ పెన్ పవర్:**బిక్నూర్ మండలం జంగంపల్లి వద్ద 44 వ జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదం జరిగింది. టిప్పర్ రాంగ్ రూట్ లో వచ్చి స్కూటీ ని ఢీ కొట్టింది. ఘటనలో ముగ్గురు అక్కడికక్కడే మృతి చెందారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరొకరు మృతి చెందారు. భార్యాభర్తలు ఇద్దరు పిల్లలు స్కూటీ పై వెళ్తున్నప్పుడు ఘటన జరిగింది.

## ఐటీడీఏ ముందు దినసరి ఉద్యోగుల ఆందోళన

**హైదరాబాద్ పెన్ పవర్:**ఉట్నూర్ లో దినసరి ఉద్యోగుల చేపట్టిన సమ్మెకు భాజపా నాయకులు మద్దతు ప్రకటించారు. ఆసిఫాబాద్ జిల్లాకు చెందిన దినసరి ఉద్యోగులు 220 మందిని విధుల నుండి ఐటీడీఏ పీవో తొలగించారు. దినసరి విధుల నుంచి తొలగించడంతో ఆగ్రహం చెందిన దినసరి ఉద్యోగులు.,వర్షంలో తడుస్తూ ఐటిడిఎ పిఓ గేటు ముందు ధర్నా చేపట్టారు. తొలగించిన వారిని వెంటనే విధుల్లోకి తీసుకొని వారి సమస్యలు పరిష్కారం చేయాలని డిమాండ్ చేసారు. ఐటీడీఏ పీవో గేటు ముందు పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేసారు.

## నలుగురు దొంగలు అరెస్టు

**హైదరాబాద్ పెన్ పవర్:**వరంగల్ జిల్లా నర్సంపేట మండలంలో నలుగురు నిందితులు ఒక గ్రూప్ గా ఏర్పడి, వీరు చేసే పనులలో సంపాదన లేకపోవడంతో సులువైన మార్గం లో ఎలాగైనా ఎక్కువ డబ్బులు సంపాదించాలనే ఉద్దేశంతో రాత్రి సమయములో దొంగతనాలు చేయాలనీ నిర్ణయించుకొని, నర్సంపేట, చుట్టుపక్కల గ్రామాలలో సోలార్ లైట్ పోలుకి ఉండే బ్యాటరీలు దొంగతనం చేయలని అనుకోని గత కొన్ని రోజుల నుండి చంద్రయ్య పల్లి, దాసరిపల్లి, భాంజిహే రావు పల్లి, ఇటుకాలపల్లీ, ఆకుల తండ, భోజ్య నాయక్ తండ, మాదన్నపేట, నాగుర్ల మహేశ్వరం గ్రామాలలో సోలార్ లైట్ పోలుకి ఉండే మొత్తం . 2,15,000 రూపాయల విలువ గల 38 బ్యాటరీలు దొంగతనం చేశారని, ఈ రోజు తెల్లవారు జామున మళ్లి దొంగతనం చేద్దామని వచ్చి రాజుపేట గ్రా అనుమానాస్పదంగా తిరుగుతుండగా అనుమానం వచ్చి సంపత్, ప్రశాంత్, మహేష్, సాంబరాజు లను అదుపులోకి తీసుకొని విచారించగా సదరు నిందితులు , వారు దొంగిలించిన బ్యాటరీలను వారి ఇంటి వద్ద డంప్ చేసుకొని, అదును చూసి ఇతర జిల్లలో అమ్ముకుంటారని. అలా దొంగతనం చేసి డంప్ చేసిన 38 బ్యాటరీలను వారి నుండి స్వాదీనం చేసుకొని వారిని రిమాండ్ కి తరలిస్తున్నామని తరలిస్తున్నామని ఏసిపి రవీందర్ రెడ్డి తెలిపారు

## లొంగిపోయిన 27 మంది మావోయిస్టులు

**హైదరాబాద్ పెన్ పవర్:**సుక్మా జిల్లా పోలీసుల ఎదుట 27 మంది మావోయిస్టులు లొంగిపోయారు. పదిమంది మహిళలు సహా మొత్తం 27 మంది మావోయిస్టుల లొంగుపోయారు. సుక్మా జిల్లా ఎస్పీ కిరణ్ చావ్హా ఎదుట మావోయిస్టులు లొంగిపోయారు. లొంగిపోయిన 27 మందిపై మొత్తం 50 లక్షల రివార్డు వున్నాయి. లొంగిపోయిన వారికి తక్షణ ఆర్థిక సహాయం కింద నగదు ప్రోత్సాహన్ని పోలీసులు అందచేసారు.బ

## సేవా తరుణి ఆధ్వర్యంలో పుస్తకాల పంపిణీ

**హైదరాబాద్ పెన్ పవర్:**,లయన్ క్లబ్ ఆఫ్ తొర్రూరు సేవా తరుణి అధ్యక్షురాలు లయన్ తుమ్మూరు శ్రీదేవి రెడ్డి ఆధ్వర్యంలో తొర్రూరు డివిజన్ కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాల ఉపాధ్యాయురాలు లయన్స్ క్లబ్ సభ్యురాలు రేణుక రెడ్డి కోరిక మేరకు విద్యార్థిని,విద్యార్థులకు బుధవారం 22 ఎన్ఎంఎంఎస్ పుస్తకాలను అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ఇన్చార్జి హెచ్ఎం యాక స్వామి మాట్లాడుతూ ఈ బుక్స్ పిల్లలకు చాలా ఉపయోగకరమని, ఆ బుక్స్ ని పూర్తిగా చదవడం వల్ల ప్రభుత్వ కళాశాలలో సీటు సంపాదించుకోవచ్చని,ప్లస్ టు వరకు పూర్తి విద్యను అభ్యసించే అవకాశం, మరియు ప్రతి సంవత్సరం 12 వేల రూపాయలను విద్యార్థికి ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు.పుస్తకాలను ఉచితంగా పంపిణీ చేసిన సేవా తరుణి సభ్యులను ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఎన్ఎంఎంఎస్ ఇంచార్జ్ టి.కుమారస్వామి, క్లబ్ సెక్రటరీ లయన్ కూన పద్మావతి, లయన్ రేణుకా రెడ్డి,లయన్ ఉమా రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## 23 నుండి పాఠశాలలలో ప్రత్యేక ఆధార్ క్యాంపులు

**హైదరాబాద్ పెన్ పవర్:** గ్రామ,వార్డు సచివాలయాల ఆధ్వర్యంలో ఈ నెల 23 నుండి 30 వరకు రాష్ట్రంలోని పాఠశాలలలో ప్రత్యేక ఆధార్ క్యాంపులను నిర్వహిస్తున్నట్లు తుగ్గలి మండల తహసిల్దార్ రవి తెలియజేశారు.ఈ మేరకు గ్రామ,వార్డు సచివాలయాల శాఖ డైరెక్టర్ మంగళవారం కలెక్టర్లకు ఆదేశాలు ఇచ్చినట్లు ఆయన తెలియజేశారు.5 నుండి 15 సంవత్సరాల మధ్య వయసు గల 8,88,923 మందితో పాటు 15 ఏళ్ల పైబడిన వారు మరో 7.6 లక్షల మంది తప్పనిసరిగా తమ ఆధార్ బయోమెట్రిక్ వివరాలను అప్డేట్ చేసుకోవాల్సి ఉందన్నారు.అటువంటి వారి కోసం పాఠశాలలలో ప్రత్యేక ఆధార్ క్యాంపులు నిర్వహిస్తున్నట్లు తహాసిల్దార్ రవి తెలియజేశారు.కావున ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలియజేశారు.

## షాపింగ్ ఫెస్టివల్ ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్

**హైదరాబాద్ పెన్ పవర్:**విశాఖపట్నం:విశాఖ వేదికగా అక్టోబర్ 16 వ తేదీ నుండి 19వ తేదీ వరకు నిర్వహించే ది గ్రేట్ వైజాగ్ షాపింగ్ ఫెస్టివల్ ఏర్పాట్లు చురుకుగా సాగుతున్నాయి.ఈ ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ హరేంధీర ప్రసాద్ అధికారులతో కలసి పరిశీలించారు.కేంధ్ర ప్రభుత్వం తగ్గించిన జిఎస్టీతో ప్రజలకు జరిగిన ప్రయోజనాలపై అవగాహన కల్పించేలా ది గ్రేట్ వైజాగ్ షాపింగ్ ఫెస్టివల్ ను ఏర్పాటు చేశారు.

## జాయింట్ కలెక్టర్ గా భావన బాధ్యతల స్వీకరణ

**హైదరాబాద్ పెన్ పవర్:**బాపట్ల జిల్లా కు 8 వ జాయింట్ కలెక్టర్ గా భావన బాధ్యతలు స్వీకరించారు.జిల్లా కలెక్టరేట్ కు చేరుకున్న జాయింట్ కలెక్టర్ కు డి ఆర్ ఓ గంగాధర్ గౌడ్, జిల్లా కలెక్టరేట్ మల్లిఖార్జున రావు, బాపట్ల,చీరాల,రేపల్లె ఆర్డీఓలు జాయింట్ కలెక్టర్ కు స్వాగతం పలికారు.అనంతరం జేసీగా భాధ్యతలు చేపట్టారు.జిల్లా అభివృద్ధికి తమ వంతు కృషిని అందిస్తామని అన్నారు.

# గాలికుంటు వ్యాధి ఎఫ్ ఎం డీ టీకా కార్యక్రమం ప్రారంభం

**జయశంకర్ భూపాలపల్లి. పెన్ పవర్:**జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని మహాదేవపూర్ మండల పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో గాలికుంటు వ్యాధి టీకా కార్యక్రమం అక్టోబర్ 15 నుండి నవంబర్ 14, 2025 వరకు కొనసాగనుంది. ఈ కార్యక్రమం జాతీయ జంతు వ్యాధి నియంత్రణ కార్యక్రమం లో భాగంగా అమలవుతోంది. ఈ కార్యక్రమంలో భాగంగా మహాదేవపూర్ మండలానికి సుమారు 12 వేల డోసులు సరఫరా చేయబడ్డాయి. ఈ కార్యక్రమ నిర్వహణకి మండలం మొత్తం మీద మూడు టీంలు ఏర్పాటు చేసి వ్యాధి నివారణ టీకాలు వివిధ గ్రామాలలో చేయబడతాయి. వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డా. బి. రాజబాపు పర్యవేక్షణలో కార్యక్రమం జరుగుతుంది.గాలికుంటు వ్యాధి చాలా వేగంగా వ్యాపించే వైరల్ వ్యాధి. ఇది పశువుల పాల ఉత్పత్తి, ప్రజనన సామర్థ్యం తగ్గించడమే కాకుండా రైతులకు ఆర్థిక నష్టాలు కలిగిస్తుంది. ప్రతి ఆరు నెలలకు టీకా వేయించడం ద్వారా దీన్ని నివారించవచ్చు. ప్రతి రైతు తన పశువులకు టీకా వేయించి పశు ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి. ఎఫ్ ఎం డీ టీకా ఉచితం, సురక్షితం మరియు శాశ్వత నివారణ మార్గం.మనందరం కలిసి మహదేవపూర్ మండలాన్ని పాదముఖ వ్యాధి రహిత



మండలంగా మార్చుకుందాంఈ కార్యక్రమంలో జిల్లా లైబ్రరీ చైర్మన్ కోట రాజబాపు సింగిల్ విండో చైర్మన్ చల్ల తిరుపతి రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డా. బి. రాజబాపు పర్యవేక్షణలో రైతులకు వ్యాధి లక్షణాలు, నివారణ చర్యలు, మరియు టీకా ప్రాముఖ్యతపై అవగాహన కార్యక్రమం ఘనంగా కల్పించారు.చల్ల తిరుపతి రెడ్డి మాట్లాడుతూ...పశువుల ఆరోగ్యం గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు బలమైన ఆధారం. ప్రతి రైతు తన పశువులకు సమయానికి టీకాలు వేయించడం ద్వారా వ్యాధులను నివారించి, ఉత్పత్తి పెంచుకోవాలని అన్నారు.ఈ సందర్భంగా శ్రీ కోట రాజబాపు గారు మాట్లాడుతూ, " లిప్రభుత్వం పశు ఆరోగ్యాన్ని అత్యంత ప్రాధాన్యతగా తీసుకుంది. పశువుల ఉత్పత్తి సామర్థ్యం పెంచడం, రైతుల సంక్షేమం కోసం ఇలాంటి టీకా కార్యక్రమాలు నిరంతరం నిర్వహించబడుతున్నాయి. అందరూ సక్రమంగా పాల్గొనాలి అన్నారు. పశు ఆరోగ్యం అంటే రైతు ఆర్థిక ఆరోగ్యం. సమయానికి టీకా వేయించడమే

వ్యాధిని ఎదుర్కొనే ఉత్తమ ఆయుధం. ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న ఈ టీకా అవకాశాన్ని ప్రతి రైతు ఉపయోగించుకో వాలి అని పిలుపునిచ్చారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో భాగంగా 185 ఎద్దులు, ఆవులకి మరియు 65 గేదెలకు ఈ వ్యాక్సిన్ వేయడం జరిగింది. శాఖ సిబ్బంది గోపాలమిత్రాలు, మైత్రి మరియు వివిధ గ్రామాల పాడి రైతులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# బస్సులు నడప వద్దు షాపులు తెరవ వద్దు

**హైదరాబాద్ పెన్ పవర్:** బీసీ రిజర్వేషన్ల పై హైకోర్టు ఇచ్చిన స్టేను నిరసిస్తూ ఈ నెల 18న తలపెట్టిన రాష్ట్ర బంద్?ను విజయవంతం చేయాలని తెలంగాణ బీసీ జేఏసీ పిలుపునిచ్చింది. బస్సులు నడప వద్దు విద్యాసంస్థలు తెరవవద్దు వ్యాపార సముదాయాలు స్వచ్ఛందంగా బంద్ చేయాలని కోరింది. గన్ పార్క్ అమరవీరుల స్థూపం వద్ద బంద్?కు సంబంధించిన వాల్ పోస్టర్?ను జేఏసీ చైర్మన్ ఆర్ కృష్ణయ్య , వైస్ చైర్మన్ వీజీఆర్ నారగౌని, వర్కింగ్ చైర్మన్ జాజుల శ్రీనివాస్ గౌడ్ , కో చైర్మెన్ రాజారామ్ యాదవ్ కలిసి ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. ఈ బంద్ తో బీసీల సెగ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు తెలిసేలా బీసీలు కదిలిరావలని పిలుపునిచ్చారు. ఆర్టీసీ యాజమాన్యంతో పాటు, విద్యాసంస్థలు, వ్యాపార సముదాయాలు స్వచ్ఛందంగా బంద్ కు సహకరించాలని కోరారు.బంద్ కు మద్దతుగా అన్ని రాజకీయ పార్టీ నాయకులను [illegible]ము ఆన్నారు. మద్దతు ఇవ్వని పార్టీలకు బీసీల ఓట్లు అడిగే హక్కు లేదుఆన్నారు. జాతీయ బీసీ సంక్షేమ సంఘం స్టేట్ సెక్రటరీ వడ్డేపల్లి హనుమంతు, జేఏసీ నాయకులు గుజ్జ కృష్ణ , గుజ్జ సత్యం, కుందారపు గణేష్ చారి, కుల్కచర్ల శ్రీనివాస్, వేముల రామకృష్ణ , నీల వెంకటేశ్, శ్యామ్ కుర్మ , విజయ్, లింగం గౌడ్, జిల్లపల్లి అంజి తదితరులు పాల్గొన్నారు.

## నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి ఆశ్రమ పాఠశాలలో ధర్నాకు దిగిన విద్యార్థినిలు

**హైదరాబాద్ పెన్ పవర్:**కల్వకుర్తి ఆశ్రమ పాఠాశాలో విద్యార్థినిలు ధర్నాకు దిగారు. వర్కర్స్ సమ్మెతో ఫుడ్ వండే వాళ్ళు లేక పరిసరాలు శుభ్రం చేసే వాళ్ళు లేక ఇబ్బందులు పడుతున్నామని విద్యార్థినిల ఆవేదన. ప్రతినిత్యం ఫుడ్డుకు అరిగోస పడుతున్నామంటున్నారు. పరిసరాలు శుభ్రం చేసే వాళ్ళు లేక దుర్గంధం వెదజల్లుతున్నాయి. ఆశ్రమ పాఠశాలలో కుక్కలు చనిపోయిన పట్టించుకునే వారే లేరుంటున్నారు. డిటిడిఓకు ఫోన్ చేసిన పట్టించుకోవడం లేదు.. విద్య బోధించే ఆధ్యాపకులే మాకు వండి పెడుతున్నారు అంటునన్నారు. పురుగుల అన్నం.. ఉడికి ఉడకని కూరలతో అనారోగ్యాల పాలవుతున్నాం. వాటర్ రావట్లేదు, తరగతి గదుల్లో లైట్లు, ఫ్యాన్లు లేవు.. బాత్ రూంలు సరిగ్గా లేవు. సమ్మెలో ఉన్న వర్కర్స్ సమస్యలు పరిష్కరించి విధుల్లో చేరే విధంగా చూడాలని విద్యార్థినిలె డిమాండ్ చేసారు.

# చిత్తడి నేలల గుర్తింపు... సంరక్షణతో పర్యాటక అభివృద్ధికి శ్రీకారం

**హైదరాబాద్ పెన్ పవర్:**'చిత్తడి నేలల సంరక్షణ భావితరాల భవిష్యత్తుకు అవసరం. పర్యావరణ పరిరక్షణ, భూగర్భ జలాల పెరుగుదల, పర్యాటక అభివృద్ధిని దృష్టిలో పెట్టుకుని రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున చిత్తడి నేలల గుర్తింపు ప్రక్రియకు శ్రీకారం చుట్టామ'ని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, అటవీ పర్యావరణ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా 16 చిత్తడి నేలలను గుర్తించి, వాటి పరిరక్షణకు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. దక్షిణ భారతదేశ చరిత్రలో ఒకేసారి ఇంత పెద్ద ఎత్తున చిత్తడి నేలలకు గుర్తించిన రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ చరిత్ర సృష్టించబోతోందని తెలిపారు. అందులో సోంపేట, తవిటి మండలాల పరిధిలో వేలాది ఎకరాల్లో విస్తరించి వున్న మూడు చిత్తడి నేలలను అనుసంధానిస్తూ భారీ పర్యాటక ప్రాజెక్టుకు రూపకల్పన చేయనున్నట్టు తెలిపారు. కొల్లేరు మాదిరిగా మరిన్ని చిత్తడి నేలలకు రాంసర్ గుర్తింపు దక్కేలా అటవీ శాఖ వన్యప్రాణి విభాగం ఆధ్వర్యంలో చర్యలు చేపడతామని చెప్పారు.

మంగళవారం మంగళగిరిలోని క్యాంపు కార్యాలయంలో పవన్ కళ్యాణ్ అధ్యక్షతన స్టేట్ వెట్ ల్యాండ్ అథారిటీ సమావేశం జరిగింది. సుప్రీంకోర్టు ఆదేశాలకు అనుగుణంగా చిత్తడి నేలల భౌగోళిక సరిహద్దుల గుర్తింపు, అభివృద్ధి తదితర అంశాలపై చర్చించారు.

ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ "సుప్రీం కోర్టు ఆదేశాలకు లోబడి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న చిత్తడి నేలల భౌగోళిక గుర్తింపు ప్రక్రియను వేగవంతం చేయాలి. రాష్ట్రవ్యాప్తంగా 23,450 చిత్తడి నేలలు ఉన్నాయి. అందులో 99.3 శాతం నేలలకు డిజిటల్ సరిహద్దుల గుర్తింపు ప్రక్రియ పూర్తయ్యింది. వీటికి ఈ నెల 28 లోపు భౌతిక సరిహద్దుల గుర్తింపు ప్రక్రియ పూర్తి చేయాల్సి ఉంది. అందుకోసం అటవీ శాఖ, రెవెన్యూ, సర్వే



విభాగాల అధికారులు సమన్వయంతో పని చేసి ఆ ప్రక్రియను నిర్ణీత గడువులోపు పూర్తి చేయాలి. పోరాటయాత్రలో సోంపేట చిత్తడి నేలలను పరిశీలించాను

చిత్తడి నేలల గుర్తింపు, అభివృద్ధి ప్రక్రియలో అన్ని రాష్ట్రాల కంటే మనం ముందున్నాం. రాష్ట్ర పరిధిలో ఒకేసారి 16 చిత్తడి నేలలకు టెక్నికల్, గ్రీవెన్స్ కమిటీ ఆమోదం లభించింది. వీటిని అధికారికంగా గుర్తిస్తూ నోటిఫై చేయబోతున్నాం. దక్షిణ భారత దేశ చరిత్రలో ఇంత పెద్ద ఎత్తున ఒకేసారి చిత్తడి నేలలకు గుర్తింపు ఇచ్చి చరిత్ర సృష్టించబోతున్నాం. అందులో సోంపేట, తవిటి మండలాల పరిధిలో 5 వేల ఎకరాల్లో విస్తరించి ఉన్న పెద్ద బీల, చిన బీల, తుంపర, చిత్తడి నేలలను ఒక కారిడార్ గా అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నాం. 2018లో పోరాట యాత్ర సందర్భంగా సోంపేట ప్రాంతంలో చిత్తడి నేలలను పరిశీలించాను. పర్యవేక్షణ లేక పేద బీల, చిన బీల ప్రాంతం ఆక్రమణలకు గురైన విషయం స్థానికులు నా దృష్టికి తీసుకువచ్చారు. అధికారంలోకి వస్తే ప్రకృతి ప్రసాదితమైన ఆ చిత్తడి నేలలకు రక్షణ కల్పించడంతోపాటు అభివృద్ధి చేయాలని భావించాము. అటవీ, పర్యావరణ శాఖ మంత్రిగా సోంపేట చిత్తడి నేలలకు అధికారిక గుర్తింపు తీసుకువచ్చే చర్యల్లో భాగస్వామి కావడం ఆనందంగా ఉంది.

పెద బీల, చిన బీల, తుంపర కలిపి వేలాది ఎకరాల్లో విస్తరించి ఉన్న చిత్తడి నేలల గుర్తింపు ప్రక్రియ పూర్తయిన అనంతరం ఆ ప్రాంతంలో పర్యాటక అభివృద్ధికి ప్రణాళికలు రూపొందిస్తాం. ఎకో టూరిజం అభివృద్ధి చేయడం ద్వారా పర్యావరణ పరిరక్షణతో పాటు స్థానికులకు ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయి. అనంతపురం జిల్లా పరిధిలోని వీరాపురం, రాజమండ్రి సమీపంలోని పుణ్యక్షేత్రంలో విస్తరించి ఉన్న చిత్తడి నేలలు అరుదైన పక్షి జాతులకు నెలవుగా ఉన్నాయి. ఈ ప్రాంతాల్లో ప్రత్యేక పక్షుల సంరక్షణ కేంద్రాలు ఏర్పాటు చేసి పర్యాటకులను ఆకర్షించే విధంగా చర్యలు తీసుకుంటాం.

రాష్ట్రంలోనే అతిపెద్ద చిత్తడినేలగా రాంసర్(అంతర్జాతీయ) గుర్తింపు పొందిన కొల్లేరు లాంటి సరస్సుల పరిరక్షణపై ప్రత్యేకంగా దృష్టి సారించాల్సిన అవసరం ఉంది. కొల్లేరు చిత్తడి నేల పరిరక్షణ కోసం అటవీశాఖ వన్యప్రాణి విభాగం ఆధ్వర్యంలో 'కొల్లేరు లేక్ మేనేజ్మెంట్ అథారిటీ ఏర్పాటు కోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచించాను. రాష్ట్రవ్యాప్తంగా గుర్తింపు పొందిన మిగిలిన చిత్తడి నేలలకు కూడా అంతర్జాతీయ గుర్తింపు లభించేందుకు కృషి చేయాలి" అని చెప్పారు.

ఈ సమావేశంలో సీసీఎల్ఏ జయలక్ష్మి, పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి శశిభూషణ్ కుమార్, పీసీసీఎఫ్ పి.వి. చలపతిరావు, అటవీశాఖ సలహాదారు మల్లికార్జునరావు, ఏపీసీసీఎఫ్ శాంతిప్రియ పాండే, అటవీ శాఖ ప్రత్యేక కార్యదర్శి ఎస్. శరవణన్, డబ్ల్యూడబ్ల్యూఎఫ్ ఇండియా రాష్ట్ర కార్యదర్శి ఫరిదా థంపాల్, ప్రముఖ శాస్త్రవేత్తలు రామ సుబ్రహ్మణ్యన్, డాక్టర్ గోల్డిన్ ఖుద్రోస్, ఇతర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# దుఃఖాన్ని కూడా రాజకీయం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

**హైదరాబాద్ పెన్ పవర్:**

భర్తను తలచుకుని బాధలో మాగంటి సునీత కన్నీళ్లు పెట్టుకుంటే ఆ దుఃఖాన్ని కూడా కాంగ్రెస్ నాయకులు రాజకీయం చేస్తున్నారని మాజీ మంత్రి హరీశ్‌రావు మండిపడ్డారు. భర్తను కోల్పోయి దుఃఖంలో ఉన్న ఆడబిడ్డను అవమానించే విధంగా మాట్లాడటం దుర్మార్గమని ఆగ్రహం వ్యక్తం చేశారు. మాగంటి సునీత దుఃఖాన్ని అవమానించేవిధంగా కాంగ్రెస్ మంత్రులు నానా మాటలు మాట్లాడుతున్నారని హరీశ్‌రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. విజ్ఞత మరచి విచక్షణ లేకుండా చిల్లర రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు.జూబ్లీహిల్స్ ప్రజల ఆశీర్వాదంతో మాగంటి గోపీనాథ్ ఐదేండ్ల కోసం బీఆర్ఎస్ నుంచి గెలిచారని హరీశ్‌రావు అన్నారు. కానీ దురదృష్టవశాత్తు చనిపోయారు.. ఆ కుటుంబాన్ని నిలబెట్టాలి.. అని అన్నారు. అందుకే జూబ్లీహిల్స్ నియోజకవర్గం నుంచి మాగంటి గోపీనాథ్ సతీమణి సునీతకు టికెట్ ఇచ్చామని తెలిపారు. భర్తను కోల్పోయిన భార్య, తండ్రిని కోల్పోయిన పిల్లలు ఎంతో దుఃఖంలో ఉన్నారని పేర్కొన్నారు. భర్తను కోల్పోయి రెండు నెలలు కాలేదు.. భర్తను తలచుకుని బాధలో మాగంటి సునీత కన్నీళ్లు పెట్టుకుంటే ఆ దుఃఖాన్ని కూడా కాంగ్రెస్ నాయకులు రాజకీయం చేస్తున్నారని మండిపడ్డారు. భర్తను కోల్పోయి దుఃఖంలో ఉన్న ఆడబిడ్డను అవమానించే విధంగా మాట్లాడటం దుర్మార్గమని ఆగ్రహం వ్యక్తం చేశారు. మాగంటి సునీత దుఃఖాన్ని అవమానించేవిధంగా కాంగ్రెస్ మంత్రులు నానా మాటలు మాట్లాడుతున్నారని హరీశ్‌రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. విజ్ఞత మరచి విచక్షణ లేకుండా చిల్లర రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు.ప్రజలు విజ్ఞులు.. ప్రజలు మంచి, చెడు ఆలోచిస్తారని హరీశ్‌రావు వ్యాఖ్యానించారు. బిహార్‌లో ఓట్ చోరీ అని రాహుల్ గాంధీ అంటున్నాడని.. జూబ్లీహిల్స్ ఎన్నికల్లో రేవంత్ రెడ్డి ఓటు చోరీ చేస్తుంటే ఎందుకు మాట్లాడవని రాహుల్ గాంధీని నిలదీశారు. రేవంత్ రెడ్డిని ఓటు చోరీ చేయకుండా నిజాయితీగా ఉండాలని చెప్పాల్సిన బాధ్యత రాహుల్ గాంధీకి లేదా అని ప్రశ్నించారు. జూబ్లీహిల్స్ లో భర్తను కోల్పోయిన సునీతను ఒడడగొట్టాలని 20 వేల దొంగ ఓట్లను కూడగట్టుకున్నారని విమర్శించారు.కాంగ్రెస్ ఏం చేసింది, బీజేపీ ఏం చేసింది అనేది ఒకసారి ఆలోచించాలని ప్రజలకు సూచించారు. తెలంగాణ విషయంలో కాంగ్రెస్, బీజేపీలు ద్రోహం చేశాయని అన్నారు. కాంగ్రెస్, బీజేపీలు చెప్పేదొకటి చేసేదొకటి అని అవిమర్శించారు. రాహుల్ గాంధీ మొహబ్బత్ కి దుకాణ్ అని అంటారు. మోదీ సబ్ కా సాత్ సబ్‌కా వికాస్ అంటారని గుర్తుచేశారు. కానీ జరుగుతున్నది ఏమిటి? హైడ్రా పేరిట పేదవారి ఇల్లు కూలగొట్టడం మొహబ్బత్ దుకాణ్ ఆ అని ప్రశ్నించారు. పెద్దపెద్ద ఇల్లులు కూల కొట్టడం లేదని అన్నారు. కాంగ్రెస్ నాయకులు పట్నం మహేందర్ రెడ్డి ఇల్లు నీళ్లల్లనే ఉంటది.. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఇల్లు హైడ్రాలనే ఉంటది. ఎమ్మెల్యే గాంధీ గవర్నమెంట్ ల్యాండ్ కబ్జా పెట్టుకుని ఉంటాడని అన్నారు. పండుగ పూట ఆదివారం నాడు రాత్రి వచ్చి గరీబోళ్ల ఇల్లు కూలగొట్టి వేల కుటుంబాలను రోడ్డుమీదికి తెచ్చిండు రేవంత్ రెడ్డి అని మండిపడ్డారు. దీనిపై సీఎం రేవంత్ రెడ్డిని రాహుల్ గాంధీ ఎందుకు ప్రశ్నించడం లేదని నిలదీశారు. పెద్దోళ్ల ఇల్లులు కూలగొట్టట్లేదు.. పేదోళ్ల ఇల్లులు ఎందుకు కూలగొడుతున్నావ్ రేవంత్ రెడ్డి అని రాహుల్ గాంధీ ఎందుకు అడగడం లేదని ప్రశ్నించారు

## ఓటు బ్యాంక్ రాజకీయాలకోసమే రిజర్వేషన్ల చిచ్చు

**సికింద్రాబాద్ పెన్ పవర్:**సికింద్రాబాద్ లోని రాయల్ రేవ్ హోటల్ లో తెలంగాణ రాష్ట్ర రెడ్డి జేఏసీ ఆధ్వర్యంలో కార్యవర్గ సమావేశాన్ని నిర్వహించారు. ఇటీవల స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు 42% రిజర్వేషన్ కేటాయించడం మూలంగా గ్రామీణ ప్రాంతాలలో ప్రజల మధ్య చిచ్చు పెట్టినట్లు అయిందని అన్నారు . ఓటు బ్యాంకు రాజకీయం కోసమే తెలంగాణలోని రాజకీయ పార్టీలు ప్రజల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టే విధంగా చేస్తున్న చర్యలను వ్యతిరేకించారు. బీసీ రిజర్వేషన్ల అంశంపై హైకోర్టులో పిటిషన్ వేయగా బీసీ రిజర్వేషన్లకు తాము వ్యతిరేకంగా ఉన్నట్లు జరుగుతున్న ప్రచారం పట్ల ఆయన స్పష్టత ఇచ్చారు. బీసీ రిజర్వేషన్లకు, బిసి కులాలకు తాము ఎప్పుడు వ్యతిరేకం కాదని, రాజ్యాంగబద్ధంగా చట్టపరంగా నిర్ణయాలు తీసుకోవాలని కోరారు.ప్రభుత్వానికి ప్రతిపక్షాలకు కనువిప్పు కలగాలని ఉద్దేశంతోనే కోర్టును ఆశ్రయించామని ఆ అంశాన్ని సైతం రాజకీయ పార్టీలు రాద్ధాంతం చేస్తున్నాయని అన్నారు. దేశంలోనే మహారాష్ట్రలో రాజ్యాంగానికి విరుద్ధంగా సుప్రీంకోర్టు తీర్పుకు వ్యతిరేకంగా జరిగిన ఎన్నికల మూలంగా ప్రజలు నష్టపోయారని అన్నారు. రాజ్యాంగానికి,సుప్రీంకోర్టు ఇచ్చే తీర్పుకు తాము కట్టుబడి ఉంటామని వెల్లడించారు.

## కొట్టుకున్న బీజేపీ, బీసీ నేతలు

**హైదరాబాద్ పెన్ పవర్:** బీజేపీ ఆఫీసులో ఫోటోల విషయంలో బీజేపీ, బీసీ సంఘాల నేతలు కొట్టుకున్నారు. బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో బీసీ సంఘం నేతలు, బీజేపీ నేతల మధ్య ఘర్షణ చెలరేగింది. ఈనెల 18న రాష్ట్ర బంద్కు మద్దతివ్వాలని కోరేందుకు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచంద్రావును ఆర్.కృష్ణయ్య, ఇతర బీసీ నేతలు కలిసారు. తరువాత నిర్వహించిన ప్రెస్ మీట్లో నేతల మధ్య ఫోటోల విషయంలో పరస్పర వాగ్వాదం జరిగింది. ఈ క్రమంలో ఒకరిపై ఒకరు దాడి జరుపుకున్నారు. కృష్ణయ్య, రాంచంద్రావు వారించినా నేతలు వినలేదు.

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికకు బీఆర్ఎస్ అభ్యర్థిగా మాగంటి సునీత గోపీనాథ్ నామినేషన్

**హైదరాబాద్ పెన్ పవర్:**బీజూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థిగా మాగంటి సునీత గోపీనాథ్ తొలి సెట్ నామినేషన్ వేశారు. షేక్‌పేటలోని తహశీల్దార్ కార్యాలయంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు, మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, ఎమ్మెల్యేలు పద్మారావు, రావుల శ్రీధర్‌రెడ్డి, దీదీప్య రావు, విష్ణువర్ధన్‌రెడ్డి, రాజ్‌కుమార్ పటేల్, సమీనా యాస్మిన్‌తో కలిసి నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారికి అందజేశారు.ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మృతి చెందడంతో జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలు జరుగుతున్న విషయం తెలిసిందే. ఉప ఎన్నికల కోసం ఎన్నికల సంఘం సోమవారం గెజిట్ నోటిఫికేషన్ జారీ చేసింది. ఈ నెల 21 వరకు నామినేషన్లు స్వీకరిస్తారు. 22న నామినేషన్ల పరిశీలన, 24న నామినేషన్ల ఉపసంహరణ ప్రక్రియ ఉంటుంది. నవంబర్ 11న ఉప ఎన్నికల పోలింగ్ జరుగనుండగా.. అదే నెల 14న కౌంటింగ్ నిర్వహించనున్నారు.

## ఈ నెల 18న గ్రూప్-2 అభ్యర్థులకు నియామక పత్రాల పంపిణీ

**హైదరాబాద్ పెన్ పవర్:**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా గ్రూప్–2 ఎంపికైన అభ్యర్థులకు నియామక పత్రాలు అందజేయనున్నారు. ఈ కార్యక్రమం అక్టోబర్ 18న హైదరాబాద్ లోని శిల్పకళా వేదికలో జరుగనుంది. మొత్తం 782 మంది గ్రూప్–2 అభ్యర్థులు ఈ సందర్భంగా నియామక పత్రాలు స్వీకరించనున్నారు. ఈ కార్యక్రమం సజావుగా జరిగేలా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు సమీక్షా సమావేశం నిర్వహించారు. అయితే, సర్టిఫికెట్ల పరిశీలనను వేగంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు. అలాగే రెవెన్యూ, హెూమ్, జీఏడీ శాఖల సమన్వయంతో ఏర్పాట్లు చేయాలని సూచించారు.

## మావోయిస్టు నెట్‌వర్క్ కూలిపోతోంది

**హైదరాబాద్ పెన్ పవర్:**గడ్చిరోలి ప్రాంతంలో వారి ఉనికికి గట్టి దెబ్బగా సీనియర్ మావో లీడర్ మల్లోజుల వేణుగోపాల్ రావు 60మంది దళ సభ్యులతో కలిసి మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ సమక్షంలో లొంగిపోయారు.

ఈ పరిణామం కేంద్ర గృహ వ్యవహారాల మంత్రి అమిత్ షా దృఢమైన, ఫలితాలపై దృష్టి పెట్టిన మరియు కాలపరిమిత వ్యూహానికి ప్రతిబింబం.

ఆయన లక్ష్యం 2026 మార్చి నాటికి నక్సలిజం పూర్తి నిర్మూలన స్పష్టంగా అమలవుతోంది. అంతర్గత భద్రత పట్ల ఆయన రాజీ లేని వైఖరి, దృఢమైన అమలు స్పష్టమైన ఫలితాలను ఇస్తున్నాయి. ఆయన మాటలు ఇప్పుడు కార్యరూపం దాల్చుతున్నాయని చెప్పడానికి ఈ లొంగుబాటులే నిదర్శనం. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ దూరదృష్టి నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం దేశంలో శాంతి, భద్రత మరియు అభివృద్ధికి ఇచ్చిన హామీలను సాకారం చేస్తోంది.

అస్త్రాలు వదలండి. లొంగిపోండి ఈ ప్రభుత్వం చెప్పిందే చేస్తుంది.


## బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో బీసీ సంఘం నేతల ఆదిపత్య పోరు

### ఆర్.కృష్ణయ్య వర్గీయుల మద్య ఆదిపత్య పోరు ..

### ఒకరిపై ఒకరుం చేయి చేసుకున్న వైనం..

**హైదరాబాద్ పెన్ పవర్:** బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆర్.కృష్ణయ్య వర్గీయుల మద్య ఆదిపత్య పోరు బగ్గుమంది. బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో చినుకు చినుకు గాలివానై తారా స్తాయికి చేరుకుని ఒకరిపై ఒకరుం చేయి చేసుకున్నారు.ఆర్.కృష్ణయ్య వర్గీయులయిన బీసీ సంఘము నేతలు గుజ్జ సత్యం, గుజ్జ కృష్ణ బిజెపి రాష్ట్ర అద్యక్షులు ఎన్.రామచంద్ర రావు తో ఫోటోలు దిగే సమయం లో ఆదిపత్య పోరు కొట్టొచ్చినట్లు కనబడింది. బీసీ సంక్షేమ సంఘం జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ ను సంఘం జాతీయ ఉపాధ్యక్షులు గుజ్జ సత్యం అనుచరుడు ఫోటోలు దిగే సమయం లో గుజ్జ కృష్ణ ను హెూదాను మరిచి పక్కకు తోసాడు.జూనియర్ అయ్యి ఉండి ఫోటోలకు ఎలా ముందుకి వెళ్తావు అంటూ ఒక్కరిపై ఒక్కరు అరుస్తూ పక్కకు తోయగా,వెంటనే స్పందించిన గుజ్జ కృష్ణ అనుచరుడు తోసిన వ్యక్తి పై దాడికి పాల్పడం తో పరిస్థితి ఉద్రుతంగా మారి ఒకరిపై ఒప్కరు చేయి చేసుని నానా భీబస్తం సృష్టించారు. వెంటనే స్పందదించిన బిజెపి రాష్ట్ర అద్యక్షుడు రామచంద్రా రావు జోక్యం తో గొడవ సద్దుమణిగింది. ఈ నెల 18 న బంద్ కు మద్దతు ఇవ్వాలని ఆర్ కృష్ణయ్య తో కలిసి బీసీ సంక్షేమ సంఘం నేతలు బిజేపీ రాష్ట్ర కార్యాలయానికి వచ్చారు.రామచంద్ర రావు, ఆర్ కృష్ణయ్య ముందే గొడవ అవ్వడం గమనార్హం

# తిరుమలలో యాచకులు, అనధికారిక హ్యాకర్ల తరలింపు ప్రత్యేక కార్యక్రమం



**హైదరాబాద్ పెన్ పవర్:**తిరుమల కొండపై భద్రతా పరమైన కారణాల దృష్ట్యా, అనుమతి లేకుండా నివసిస్తున్న వ్యక్తులపై ప్రత్యేక చర్యలు చేపట్టాలని జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు, టిటిడి సివిఎస్ఓ మురళీకృష్ణ, ఆదేశాల మేరకు తిరుపతి జిల్లా పోలీసులు, టిటిడి విజిలెన్స్ మరియు హెల్త్ అండ్ శానిటేషన్ శాఖ సంయుక్తంగా గత మూడు రోజులుగా ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు.

ఈ కార్యక్రమం కళ్యాణకట్ట సమీపం, ఎస్వీ షాపింగ్ కాంప్లెక్స్, పిఏసీ, నందకం, సిఆర్ఓ ఆఫీస్, జిఎన్‌సి ప్రాంతాల్లో దీర్ఘకాలంగా నివసిస్తున్న యాచకులు మరియు అనధికారిక హ్యాకర్లను గుర్తించి వారిని తిరుమల నుండి తరలించే చర్యలు తీసుకోవడం జరిగింది..

ఇటీవల కొంతమంది స్థానిక హెూటళ్లలో పనిచేస్తూ భక్తుల కోసం ఏర్పాటు చేసిన షెడ్లు, హాళ్లను ఆక్రమించి అక్కడే బస చేస్తూ ఉన్నారని గుర్తించడం జరిగింది వీరిలో కొందరి మధ్య తరచూ గొడవలు జరుగుతుండటంతో శాంతిభద్రతలకు అంతరాయం కలుగుతోంది.

దీనిని నివారించేందుకు తిరుపతి పోలీసులు, టిటిడి విజిలెన్స్, హెల్త్ అండ్ శానిటేషన్ శాఖ సంయుక్తంగా నిర్వహించిన ఈ ప్రత్యేక డ్రైవ్‌లో గత మూడు రోజుల్లో 187 మంది యాచకులు మరియు అనధికారిక హ్యాకర్లు గుర్తించబడి తిరుమల నుండి కిందకు తరలించడం జరిగింది. కళ్యాణకట్ట ప్రాంతంలోని షెడ్లు, ఎస్వీ షాపింగ్ కాంప్లెక్స్, నందకం, సిఆర్ఓ ఆఫీస్ వెనుకభాగం, జిఎన్‌సి మండపం ప్రాంతాలను ఖాళీ చేయించి భక్తుల సౌకర్యార్థం శుభ్రపరిచే చర్యలు తీసుకోబడ్డాయి. అలాగే 73 మంది అనుమానితుల వేలిముద్రలు సేకరించి రికార్డులు పరిశీలించబడ్డాయి. ఈ చర్యలను భక్తులు, స్థానికులు స్వాగతించారు. భద్రతా పరంగా తిరుమలలో శాంతియుత వాతావరణం కొనసాగడానికి ఇది సహకరిస్తుందని అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా పోలీసులు స్థానిక హెూటళ్ల యజమానులు, టీ షాపులు మరియు చిల్లర వ్యాపార నిర్వాహకులకు సూచనలు చేశారు ు తమ వద్ద పని చేసే కార్మికులకు సరైన వసతి, సదుపాయాలు కల్పించి, పని ముగిసిన తర్వాత వారిని తిరుపతిలోనే ఉంచి ప్రతిరోజూ పైకి తీసుకురావాలని, తిరుమలలో అనధికారికంగా నివసించకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. గత రెండు నెలల్లో కూడా ఇలాంటి సంయుక్త డ్రైవ్ నిర్వహించి 175 మందిని తిరుమల నుండి కిందకు తరలించారు. ఇకపై కూడా ఇటువంటి డ్రైవ్‌లు తరచుగా నిర్వహిస్తూ అనుమానితులను, అనధికారిక హ్యాకర్లను, యాచకులను తరలించే చర్యలు కొనసాగుతాయని అధికారులు తెలిపారు.

తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు, భక్తుల భద్రత, తిరుమల పవిత్రత కోసం ఇలాంటి చర్యలు నిరంతరం కొనసాగుతాయని పేర్కొన్నారు. అనుమతి లేకుండా తిరుమలలో నివసించేవారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# ప్రతి ఒక్కరూ సిపిఆర్ పై అవగాహన ఉండాలి

**కరీంనగర్ పెన్ పవర్:**గుండెపోటు సమయంలో అవలంబించవలసిన సిపిఆర్ కార్డియో పల్మనరీ రెసిసికేషన్, పద్ధతిపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు.

సోమవారం నుండి 17 వరకు సిపిఆర్ అవగాహన వారోత్సవాల సందర్భంగా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో వైద్య సిబ్బందికి సిపిఆర్ పై శిక్షణ నిర్వహిస్తున్నారు.

బుధవారం ఈ కార్యక్రమానికి హాజరైన జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ. గుండెపోటు సంభవించిన సమయంలో మొదటి కొన్ని గోల్డెన్ సెకండ్లు వృథా చేయొద్దని అన్నారు. ఈ సమయంలో సిపిఆర్ చేసినట్లయితే ప్రాణాన్ని రక్షించే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని తెలిపారు. ఈ మధ్యకాలంలో వయసుతో నిమిత్తం లేకుండా గుండెపోటు సంభవిస్తుందని, అందువల్ల ప్రతి ఇంట్లోనూ కుటుంబ సభ్యులకు కూడా సిపిఆర్ పై అవగాహన ఎంతో అవసరమని అన్నారు. ప్రతి వ్యక్తికి సరైన పద్ధతిలో సిపిఆర్ విధానం తెలియాలని అన్నారు.

ఈ సందర్భంగా సిపిఆర్ సమయంలో చేయవలసిన, చేయకూడని పనులను గురించి వైద్యులు డెమో ద్వారా సిబ్బందికి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ ప్రభుత్వ మెడికల్ కళాశాల అడిషనల్ డీఎంఈ తక్కుద్దీన్ ఖాన్, జిల్లా వైద్యాధికారి వెంకటరమణ, సూపరింటెండెంట్ వీరారెడ్డి, ఆర్ఎంఓ నవీన, ప్రోగ్రామ్ ఆఫీసర్ సనా, డాక్టర్ నరేష్ పాల్గొన్నారు.

# బెజ్జంకిలో వరి కొనుగోలు ప్రక్రికను పరిశీలించిన కలెక్టర్

**సిద్దిపేట పెన్ పవర్:**బెజ్జంకి వ్యవసాయ మార్కెట్ కమిటీ గో దాంలో వరి ధాన్య కొనుగోలు ప్రక్రియను జిల్లా కలెక్టర్ కె. హైమావతి క్షేత్రస్థాయిలో పరిశీలిం చారు.క్రితం సీజన్ లో 12 వేల క్వింటాల పైగా వరి ధాన్యం కొన్నామని ఏఎంసి ప్రాంతంలో వరి కోతలు మొదలయ్యాయని సిబ్బంది కలెక్టర్ కి తెలిపారు. ఏఎంసి మొత్తం కలియ తిరిగారు. ప్రభుత్వం నిర్దేశించిన తేమశాతం రాగానే గన్ని ల్లో నింపాలని ఆదేశించారు. తేమశాతం చెక్ చేశారు తేమశాతం వచ్చిన కూడా గన్ని లలో నింపట్లేదని అడగ్గా ధాన్యం ఆన్ లోడింగ్ మిల్లు కేటాయించ లేదని సెంటర్ సిబ్బంది తెలపగా, వెంటనే అన్ని వరిధాన్య కొనుగోలు కేంద్రాలకు ఆయా దగ్గరలోని రైస్ మిల్లును కేటాయించే ప్రక్రియను త్వరగా పూర్తి చెయ్యాలని. డీసీఎస్ఓ నీ ఫోన్ ద్వారా ఆదేశించారు. ఏఎంసి లోపల శుభ్రంగా ఉంచాలనీ తాగునీటి వసతి, టార్పలిన్ కవర్లు, పాడి క్లీనర్ లు, గన్ని బ్యాగులు ఇతర అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు. ఈ సీజన్ లో జిల్లా మొత్తం 6లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం వస్తుందని అంచనా వేస్తున్నామని రైతులు ఎవ్వరు దళారుల వద్దకు వెళ్లి నష్టపోకుండా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే వరి ధాన్యం అమ్ముకోవాలని, బ్యాంక్ అకౌంట్, ఫోన్ నెంబర్ లింక్, ఆధార్ అప్డేట్ చేసుకుంటే పేమెంట్ లో ఎలాంటి సాంకేతిక సమస్యలు రావని రైతులకు పిలుపునిచ్చారు.

అనంతరం బెజ్జంకీ మండల కేంద్రంలోని పలు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు.బండి పల్లి మణెమ్మ ఇళ్లు పరిశీలిస్తూ బాగా కట్టుకుంటున్నారని ఎన్ని బిల్లులు వచ్చాయని కలెక్టర్ అడగ్గా 3 బిల్లులు 4 లక్షలు వచ్చాయనీ మొత్తం నిర్మాణం పూర్తి కాగానే ఫైనల్ క్యాప్చర్ చేస్తానని ఏ ఈ హౌసింగ్ కలెక్టర్ కి తెలిపారు. అలాగే బండి పల్లి రాజవ్వ ఇంటిని పరిశీలిస్తూ నిర్మాణం వేగంగా పూర్తి చెయ్యాలని పే మెంట్ గూర్చి కలెక్టర్ అడగ్గా 2 బిల్లులు 2 లక్షలు అకౌంట్ లో పడ్డాయని స్లాప్ పే- మెంట్ క్యాప్చర్ చేశానని ఏ ఈ కలెక్టర్ కి తెలిపారు. ఇంటి నిర్మాణం పూర్తి చేసుకుంటే పేమెంట్ లో ఎలాంటి సమస్యలు లేవని తప్పకుండా అకౌంట్ లో జమ అవుతాయని లబ్దిదారులకు సూచించారు.కలెక్టర్ వెంట తహసిల్దార్ శ్రీకాంత్, ఎంపిడిఒ ఉన్నారు.

## జూబ్లీహిల్స్ పోరుకు అంతా రెడీ

**హైదరాబాద్, పెన్ పవర్:**జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో బీజేపీ అభ్యర్థపై ఉత్కంఠ వీడింది. బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా లంకల దీపక్ రెడ్డి పేరు ఖరారైంది. ఈ మేరకు బీజేపీ అధిష్టానం దీపక్ రెడ్డి పేరు బుధవారం ప్రకటించింది. కాంగ్రెస్ పార్టీ నుంచి నవీన్ యాదవ్ బరిలోకి దిగుతున్నారు. ప్రతిపక్ష పార్టీ బీఆర్ఎస్ నుంచి దివంగత ఎమ్మెల్యే మాగంటి గోపినాథ్ సతీమణి సునీత పోటీ చేస్తున్నారు. గోపినాథ్ ఆకస్మిక మృతిలో జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక అనివార్యమైంది.

**మాగంటి సునీత నామినేషన్..**

జూబ్లీహిల్స్ బీఆర్ఎస్ అభ్యర్థిగా గోపినాథ్ భార్య మాగంగి సునీత నామినేషన్ దాఖలు చేశారు. గురువారం షేక్ పేట తహసీల్దార్ ఆఫీస్ లో మాగంటి సునీత నామినేషన్ దాఖలు చేశారు. ఆమె వెంట జగదీష్ రెడ్డి, కేటీఆర్, తలసానితో సహా బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలు వెళ్లారు.

**జూబ్లీహిల్స్ ఉపఎన్నిక పూర్తి షెడ్యూల్ ఇదే**

జూబ్లీహిల్స్ ఉపఎన్నిక నోటిఫికేషన్ విడుదల:- 13 అక్టోబర్ 2025
జూబ్లీహిల్స్ ఉపఎన్నిక నామినేషన్‌కు తుది గడువు:- 21-10-2025
జూబ్లీహిల్స్ ఉపఎన్నిక నామినేషన్ల పరిశీలన -22-10-2025
జూబ్లీహిల్స్ ఉపఎన్నిక నామినేషన్ ఉపసంహరణ ఎప్పుడు:- 24-10-2025
జూబ్లీహిల్స్ ఉపఎన్నిక పోలింగ్ ఎప్పుడు:-11-11-2025
నవంబర్ 14న ఓట్లు లెక్కించి ఫలితాలు ప్రకటించనున్న ఎలక్షన్ కమిషన్

మొత్తం 407 పోలింగ్ బూత్‌లు ఏర్పాటు

జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో 139 లొకేషన్లలో 407 పోలింగ్ బూత్‌లు ఏర్పాటు చేస్తారు. ఇందులో 183 బూతుల్లో 1,200 కంటే ఎక్కువ ఓటర్లు ఉంటారు. ఏ పోలింగ్ కేంద్రంలోనూ 1,500 మందికి మించి ఓటర్లు ఉండేలా రేషనలైజేషన్ పూర్తి చేశారు. ప్రతి పోలింగ్ బూత్ ఓటర్ నివాసానికి 2 కి.మీ. దూరంలో ఉండేలా అధికారులు చర్యలు తీసుకున్నారు. బూత్ లెవల్ ఆఫీసర్లు (బీఎల్ఓలు) 3,500 మందికి ఎన్నికల నిర్వహణపై శిక్షణ పొందారు. మొబైల్ ఫోన్లు పోలింగ్ బూత్ వెలుపల డిపాజిట్ చేయాలి.కొత్త యాప్‌లు, ఈసీఐనెట్ వంటి డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌లు ఉపయోగించి ఓటింగ్ లో ఈసీ, అధికారులు పారదర్శకత పెంచారు. హైదరాబాద్‌లోని ప్రముఖ రెసిడెన్షియల్ ప్రాంతం జూబ్లీహిల్స్ ఏరియా. ఇది సికింద్రాబాద్ లోక్‌సభ నియోజకవర్గంలో భాగం. ఈ ఉపఎన్నికలో 3.92 లక్షల మంది ఓటర్లు తమ హక్కు ఉపయోగించుకోనున్నారు.

## పౌష్టికాహారం తల్లీ పిల్లకు ఆరోగ్యకరం




**హైదరాబాద్ పెన్ పవర్:**ఐసిడిఎస్ పిడుగురాళ్ల ప్రాజెక్టు ఆధ్వర్యంలో పిడుగురాళ్ల చెరువు కట్ట బజార్ 14వ సచివాలయం నందు బుధవారం 8వ రాష్ట్రీయ పోషణ మాసం సందర్భంగా పౌష్టికాహారం పై అంగన్వాడీ పిల్లలకు, తల్లులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పిడుగురాళ్ల ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సిడిపిఓ పి రాజేశ్వరి, సూపర్వైజర్ ఎస్ నాగమణి హాజరయ్యారు. ఈ సందర్భంగా అంగన్వాడి విద్యార్థులకు అదేవిధంగా వారి తల్లిదండ్రులకు పౌష్టికాహారం గురించి, ఆరోగ్యం పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి అధికారులతో పాటు మహిళా పోలీస్ ఓ. అంజలి, ఏఎన్ఎం ఎం. సుజాత, ఆశా వర్కర్లు కే భాగ్యలక్ష్మి, ఎస్ కే బీబీజాన్, అంగన్వాడీ కార్యకర్తలు టీ. లక్ష్మీ దుర్గ, షేక్ హసీనా, పి రత్నకుమారి, ఎన్ సుభాషిని, ఎస్కే పీర్ మాబుబ్బి, ఏ. భూలక్ష్మి, పి. చంద్రమ్మ, జి. అన్నమ్మ, వీ. రూపా, షేక్ ఖుదా జోష్బి తదితరులు పాల్గొన్నారు.

# ఆహ్లాదం తక్కువ - భయానకం ఎక్కువ

**స్మశాన వాటికలో దట్టమైన ముళ్లపొదలు**



**హైదరాబాద్ పెన్ పవర్:**శిరివెళ్లజి మండల కేంద్రంలోని శిరివెళ్ల మేజర్ గ్రామపంచాయతీలో హిందూ ప్రధాన శ్మశాన వాటిక గత కొన్నేళ్లుగా అభివృద్ధికి నోచుకోలేదని చీకటి పడితే భయానక వాతావరణం నెలకొని ఉన్నదని గ్రామ ప్రజలు పేర్కొంటున్నారు. ఆహ్లాదకర వాతావరణం కల్పించేందుకు తగిన వసతులు ఏర్పాటు చేయాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చెపుతున్నాయేగాని ఆచరణకు మాత్రం నోచుకోవడం లేదని శిరివెళ్ల హిందూ స్మశాన వాటిక ప్రజలు పేర్కొంటున్నారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద స్మశాన వాటికలో మౌలిక వసతులు కల్పించి ఆహ్లాదకర వాతావరణం సృష్టించాలని ప్రభుత్వం ఆదేశిస్తున్నప్పటికీ శిరివెళ్ల హిందూ స్మశాన వాటికలో మాత్రం భయానక వాతావరణం నెలకొన్నదని అంటున్నారు. స్మశాన వాటిక అభివృద్ధికి నోచుకోలేక పోవడంతో ముళ్ళపొదలు. అపరిశుభ్రత వాతావరణం నెలకొని ఉండడంతో ఆహ్లాదకర వాతావరణం కంటే భయానక వాతావరణం నెలకొని ఉన్నదని దహన సంస్కారాలు చేయాలన్నా తీవ్ర అవస్థలు పడుతున్నట్లు పలువురు గ్రామ ప్రజలు పేర్కొంటున్నారు. రెండు ప్రధాన చర్చిలు రెండు ప్రధాన ఎస్సీ సామాజిక వర్గ కాలనీలకు వెళ్లాలంటే హిందూ స్మశాన వాటికను దాటి వెళ్లాలని ఒక వైపు సిసి రోడ్డు మరోవైపు మట్టిరోడ్డు ఉన్నదని స్మశాన వాటికకు ఈ రహదారులు ఆనుకొని అతి సమీపాన ఉండడంతో చిన్నారులు అనారోగ్యానికి గురైన వ్యక్తులు మహిళలు చీకటి పడగానే అటువైపు వెళ్లాలంటే బెంబేలెత్తిపోతున్నట్లు పేర్కొంటున్నారు.

హిందూ స్మశాన వాటికలో అంత్యక్రియలు దహన సంస్కారాలు చివరి మజిలీలో జరపాల్సిన కార్యక్రమాలకు అక్కడి పరిసరాలు అసౌకర్యంగా ప్రతిబంధకంగా ఉన్నాయని హిందూ స్మశాన వాటికకు సంబంధించిన ప్రజలు తెలియజేశారు శిరివెళ్ల మేజరు గ్రామ పంచాయితీ లోని పలు హిందూ కాలాలనిల నుంచి మృతదేహాలను తీసుకొచ్చి అక్కడ ఉన్న శ్మశాన వాటికలో దహన సంస్కారాలు నిర్వహిస్తారు. వేల సంఖ్యలో జనాభా కలిగి ఉన్నారని శ్మశాన వాటికలో సరైన వసతులు లేకపోవడంతో ఇబ్బందులు తప్పడం లేదని అంటున్నారు.. వర్షం కురిస్తే పరిస్థితి మరింత దయనీయంగా ఉంటుందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం యొక్క అధికారులు మరియు శిరివెళ్ల మేజర్ గ్రామపంచాయతీ అధికారులు స్పందించి హిందూ స్మశాన వాటికలో మౌలిక వసతులు కల్పించి ఆహ్లాదకర వాతావరణాన్ని ఏర్పాటు చేయాలని పలువురు పేర్కొన్నారు.

# గడ్చిరోలి పోలీసుల భారీ విజయం

**ఫడ్నవీస్ చేతికి తన తుపాకీ సమర్పణ**

**హైదరాబాద్, అక్టోబరు 15 పెన్ పవర్:** మావోయిస్టులపై పోరాటంలో మహారాష్ట్రలోని గడ్చిరోలి పోలీసులు భారీ విజయం సాధించారు. ఎలాంటి రక్తపాతం లేకుండా, ఒకేసారి 61 మంది మావోయిస్టులు పోలీసుల ఎదుట లొంగిపోయారు. మావోయిస్టు అగ్రనేత మల్లోజుల వేణుగోపాల్ రావు గడ్చిరోలి పోలీసుల వద్దకు వెళ్లి లొంగుబాటు విషయం చెప్పారు. ఆయనతో పాటు మరో 60 మంది ఆయుధాలు వీడతారని స్పష్టం చేశారు. అయితే మహారాష్ట్ర సీఎం దేవెంద్ర ఫడ్నవీస్ సమక్షంలోనే లొంగిపోతానని.. అప్పుడే తన లొంగుబాటు ప్రకటన చేయాలని కండీషన్ పెట్టారు. ఈ విషయాన్ని గడ్చిరోలి పోలీసులు రాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ కు తెలిపారు. మంచి కోసం తాను ఓ అడుగు ముందుకేశారు. మావోయిస్టు అగ్రనేత మల్లోజుల వేణుగోపాల్, సోను అలియాస్ భూపతి తీసుకున్న నిర్ణయాన్ని ఆయన స్వాగతించారు. సాయుధ మార్గాన్ని విడిచిపెడుతున్న సందర్భంగా ఫడ్నవీస్ చేతికి తన తుపాకీ సమర్పించారు. ప్రభుత్వంతో శాంతి చర్చలు జరిపి జన జీవన స్రవంతిలోకి రావాల్సిన మల్లోజుల కోరిక నెరవేరింది. మల్లోజులతో పాటు 60 మందికి పైగా సహచర మావోయిస్టులు బుధవారం ఉదయం ఫడ్రవీస్ సమక్షంలో గడ్చిరోలి పోలీసుల ఎదుట లొంగిపోయారు. గడ్చిరోలి పోలీస్ ప్రధాన కార్యాలయంలో మావోయిస్టుల లొంగుబాటు జరిగింది. 61 మంది మావోయిస్టుల లొంగుబాటు అవుతున్నారని సీఎం, హోంమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ స్వయంగా గడ్చిరోలి పోలీస్ ప్రధాన కార్యాలయానికి వెళ్లారు. లొంగుబాటు సందర్భంగా మావోయిస్టులు సీఎం ఫడ్నవీస్, పోలీసులకు తమ ఆయుధాలను సమర్పించారు. భూపతి అలియాస్ సోనుతో పాటు, మరో ఇద్దరు ప్రముఖ మావోయిస్టులు.. మొత్తం 61 మంది ఆయుధాలను వీడారు. ఛత్తీస్‌గఢ్ సరిహద్దులోని మహారాష్ట్ర వైపు ఉన్న దక్షిణ గడ్చిరోలి జిల్లాలోని దట్టమైన అడవిలో మావోయిస్టులు లొంగిపోవాలని నిర్ణయం ప్రకటించడంతో దేశ వ్యాప్తంగా చర్చ జరిగింది. గడ్చిరోలి చరిత్రలో అతిపెద్ద లొంగుబాటు ఇది. అయితే మల్లోజుల వేణుగోపాల్ రావు పేరు ప్రముఖంగా వినిపించింది. ఎవరీయన మావోయిస్టు పొలిట్‌బ్యూరో సభ్యుడు మరియు కేంద్ర కమిటీ సభ్యుడు మల్లోజుల వేణుగోపాల్ రావు అలియాస్ సోను అలియాస్ భూపతి నక్సల్ ఉద్యమానికి కేంద్రంగా నిలిచారు.

మూడు దశాబ్దాలకు పైగా పోలీసులు, భద్రతా బలగాలకు ముచ్చెమటలు పట్టించిన మల్లోజుల వేణుగోపాల్ తెలంగాణలోని పెద్దపల్లికి చెందినవారు. మల్లోజుల వెంకటయ్య, మధురమ్మ దంపతులకు మూడో సంతానం. తెలంగాణ సాయుధ పోరాటంలో తండ్రి వెంకటయ్య పాల్గొన్నారు. చిన్ననాటి నుంచి తండ్రి ప్రభావం పిల్లలపై ఉండేది. ఆయన నుంచి స్ఫూర్తి పొందిన వేణుగోపాల్, ఆయన రెండో అన్న కోటేశ్వరరావు పిలుపుతో ఉద్యమబాట పట్టారు. చదువు అయ్యాక అన్న పిలుపు మేరకు అడవిబాట పట్టి ఉద్యమంలో చేరారు. అంచెలంచెలుగా ఎదిగిన మల్లోజుల మావోయిస్టు పార్టీలో పొలిట్ బ్యూరో సభ్యుడు స్థాయికి చేరారు. మల్లోజుల మీద రూ.6 కోట్ల రివార్డ్ ఉందని గడ్చిరోలి పోలీసులు తెలిపారు.రాష్ట్ర మావోయిస్టు దళానికి నాయకత్వం వహించిన మల్లోజుల కొంతకాలం నుంచి ఆయుధాలు వీడాలని భావిస్తున్నారు. ఇందులో భాగంగా గడ్చిరోలి పోలీసులను ఆశ్రయించి లొంగుబాటు గురించి చెప్పారు. ఆయన కండీషన్ మేరకు సీఎం దేవేంద్ర ఫడ్నవీస్ గడ్చిరోలి పోలీస్ ప్రధాన కార్యాలయానికి వెళ్లగా అక్కడ మల్లోజుల వేణుగోపాల్, 60 మంది లొంగిపోయారు. అభయ్ అనే పేరుతో మావోయిస్టు పార్టీ తరపున లేఖలు విడుదల చేసేవారు. మావోయిస్టు పార్టీలో ఆయనను భూపతి, అభయ్, వివేక్ అనే పేర్లతో పిలిచేవారని సమాచారం.